




RNI: TELTEL12215

https://www.youtube.com/@PrabhathaSuryuduNews

https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

ప్రచురణ :తెలంగాణ , సంపాదకులు :చెరుకు ఉపేందర్ , శుక్రవారం - 23 - ఆగష్టు - 2024 ,

సంపుటి 01, సంచిక 349, పేజీలు -4 వెల రూ.5/-





## ఇలాంటి తాటాకు చప్పుళ్లకు తెలంగాణా భయపడదు

- ప్రజాపాలనలో ప్రశ్నించడమే పాపమా..
- కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ మండిపాటు

హామీలు అమలు చేయాలంటే బెదిరింపులు, బ్లాక్ మెయిళ్లు, దాడులు, కేసులు

– ఇందిరమ్మ రాజ్యమంటే ఆనాటి ఎమర్జెన్సీని అప్రకటితంగా అమలు చేయటమేనా




## గ్రూప్ 1 పరీక్షపై మంత్రి లోకేష్‌కు మరో మంత్రి కీలక వినతి..!

# బ్యాంకులను రైతుల కోసం జాతీయం చేశారు ఇందిరాగాంధీ

- బీఆర్ఎస్ సన్నాసులను నమ్ముకుంటే అంతే సంగతులు
- రూ. 2 లక్షల రుణమాఫీకి కట్టుబడి ఉన్నామన్న రేవంత్
- త్వరలోనే ప్రతి రుణం మాఫీ అవుతుందని హామీ
- బీఆర్ఎస్ అబద్ధాలు ప్రచారం చేస్తోందని మండిపాటు



హైదరాబాద్: ఎడ్యుకేషన్, ఇరిగేషన్ మా ప్రయారిటీ అని నెహ్రూ పరిపాలన సాగించారని, బ్యాంకులను రైతుల కోసం జాతీయం చేశారు ఇందిరాగాంధీ అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. పేదలకు భూములు ఇచ్చి ఆత్మగౌరవం పెంచారు ఇందిరాగాంధీ అని, సాంకేతిక రంగాన్ని పెంచి పోషించారు రాజీవ్ గాంధీ అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. సాంకేతిక విప్లవం తెచ్చారు రాజీవ్ గాంధీ అని, పీవీ లాంటి ప్రధానులు దేశం కోసం ప్రణాళికలు రచించి దేశాన్ని ముందుకు నడిపించారన్నారు. స్వతంత్ర పోరాటం కోసం గుజరాత్ నుండి గాంధీ.. వల్లభాయ్ పటేల్ బయలుదేరారని, అదే గుజరాత్ నుండి.. మోడీ.. అమిత్ షా లు బయలు దేరారని, ఆ ఇద్దరినీ చూస్తే దేశం గర్విస్తుంది ఈ ఇద్దరు దేశం సంపద లూటీ చేస్తున్నారన్నారు రేవంత్ రెడ్డి. అంతేకాకుండా..'బీఆర్ఎస్ సన్నాసులు బీజేపీ నీ ఎందుకు నిలదీయడం లేదు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందో.. మలినం అవుతుందో వాళ్ళ ఇష్టం. కేసీఆర్ ఎందుకు బీజేపీ దోపిడీ మీద ఎందుకు స్పందించడం లేదు. ట్విట్టర్ టిల్లు ఎందుకు మాట్లాడరు. బీజేపీకి అనుకూలం కాబట్టే ఆయన స్పందించరు. జేసీసీ విషయంలో బీఆర్ఎస్ విధానం ఏంటి..? అమిత్ షా.. మోడీని మెప్పించడానికి రాజీవ్ గాంధీ విగ్రహం తీసేస్త అంటున్నారు. ఎయిర్ పోర్ట్ కి రాజీవ్ గాంధీ పేరు మారుస్తాం అంటున్నారు. చెయ్ వేసి చూడు.. వీపు పగలకొట్టక పోతే పేరు మార్చుకుంట. తెలంగాణ కి తల్లి సోనియా గాంధీ. సచివాలయం బయట కాదు.. లోపల తెలంగాణ తల్లి విగ్రహం పెడతాం. పదేళ్లు ఈ సన్నాసులు ఎందుకు పెట్టలేదు తెలంగాణ తల్లి విగ్రహం. మిగతా..2లో

## వచ్చేనెల 11 నుంచి ఉచిత ఇసుక

- బుకింగ్ కోసం ప్రత్యేక కౌంటర్లు
- సరఫరాలో ఫిర్యాదుల స్వీకరణకు టోల్ ఫ్రీ నెంబర్ : 18005994599
- ఉచిత ఇసుక విధానం అమలుపై సీఎం చంద్రబాబు సమీక్ష



అమరావతి: రాష్ట్రంలో కొత్త ఇసుక విధానాన్ని వచ్చేనెల 11 నుంచి అమల్లోకి తీసుకొస్తున్నట్లు.. దీని బుకింగ్ కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఇసుకకు సంబంధించిన ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నెంబర్ 18005994599, మిగతా..2లో



## కోల్ కత్తా డాక్టర్ రేప్..

### మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ పై లై డిటెక్టర్ టెస్ట్! సుప్రీంకోర్టు ఆగ్రహం

కలకత్తా : కోల్ కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్ ఘోష్ కు పాలిగ్రాఫ్ పరీక్ష నిర్వహించాలని సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ భావిస్తోంది. విచారణలో ఆయన ఇచ్చిన కొన్ని సమాధానాల్లో వ్యత్యాసాలు కనిపించడంతో లై డిటెక్టర్ పరీక్ష నిర్వహించాలని నిర్ణయించినట్లు సీబీఐ అధికారి ఒకరు తెలిపారు.కోల్ కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ లో ఈ నెల ప్రారంభంలో 31 ఏళ్ల ట్రైనీ డాక్టర్ ఆసుపత్రి సెమినార్ గదిలోనే అత్యాచారం, మిగతా..2లో

# లేట్ చేస్తే అక్కడికి నేనే వెళ్తా




ప్రజల భద్రతకు ఒక భరోసా ఇచ్చేలా పోలీసు శాఖ పనిచేయాలని.... పూర్తి స్థాయి శాంతి భద్రతలతో మళ్లీ ప్రశాంతమైన రాష్ట్రంగా ఏపీ కనిపించాలని సీఎం అన్నారు.రాజకీయ పార్టీల అణిచివేతకు ఉపయోగించుకుంది కానీ.....పోలీసు శాఖ సామర్థ్యం మాత్రం పెంచేలేదని అన్నారు. నేర పరిశోధనలో కీలకమైన ఫింగర్ ప్రింట్ వంటి విభాగాలకు, పరికరాలకు కనీసం రూ.10 కోట్లు యాన్యువల్ మెయింటనెన్స్ చార్జెస్ చెల్లించకపోవడంపై ముఖ్యమంత్రి విస్మయం వ్యక్తం చేశారు.

అమరావతి: ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడితే అదే వారికి చివరి రోజు కావాలి. విచారణలో పోలీసులు ఆలస్యం చేస్తే నేనే ఘటనా స్థలానికి వెళతా! శాంతి భద్రతల విషయంలో రాజీలేదు. పోలీసు సిబ్బందిలో అలసత్వాన్ని సహించేది లేదు. నేరం చేస్తే శిక్ష తప్పదనే భయం కల్పించేలా పోలీసు శాఖ పని చేయాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో పోలీసింగ్ లో స్పష్టమైన మార్పు కనిపించాలని చంద్రబాబు అన్నారు. నేరం జరిగిన తరువాత నేరస్తులను పట్టుకోవడం, శిక్షించడం ఒక ఎత్తు అయితే...అసలు నేరం చేయాలంటేనే భయపడే పరిస్థితి కల్పించాలని సీఎం అన్నారు.

- ఆపని చేస్తే ఎవరైనా అదే చివరి రోజు
- గత ప్రభుత్వంలో 46 శాతం పెరిగిన నేరాలు
- కాలం చెల్లిన వాహనాలు
- నిధులు విడుదలకు సీఎం అంగీకారం




## విగ్రహాల చుట్టూ తిరుగుతోన్న తెలంగాణ రాజకీయం..

- తెలంగాణలోని మూడు ప్రధాన పార్టీలు సచివాలయంలో విగ్రహాల ఏర్పాటుపై పోటా పోటీ ప్రకటనలు
- అసలు అక్కడ రాజకీయ నాయకుల విగ్రహాలు వద్దే వద్దంటూ షాకిచ్చారు ఓ బీజేపీ ఎమ్మెల్యే
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి సచివాయంలో రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టేందుకు ఏర్పాట్లు
- ఎవరి విగ్రహం పెట్టాలో ప్రజలనే అడుగుదామని ఆయన అన్నారు

### మృతుల కుటుంబాలకు రూ. కోటి చొప్పున

## పరిహారం ప్రకటించిన చంద్రబాబు



అమరావతి: అచ్యుతాపురం సెజ్ లోని ఫార్మా కంపెనీ ప్రమాద బాధితులను ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పరామర్శించారు. ఈరోజు విశాఖపట్నం చేరుకున్న ఆయన... నేరుగా మెడికవర్ ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పే ప్రయత్నం చేశారు. బాధితులు త్వరగా కోలుకునేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. వైద్యులతో మాట్లాడి క్షతగాత్రులకు అందిస్తున్న చికిత్స వివరాలను తెలుసుకున్నారు. అనంతరం బాధితుల కుటుంబ సభ్యులతో చంద్రబాబు మాట్లాడారు. ఎవరూ భయపడొద్దని, ధైర్యంగా ఉండాలని ఆయన అన్నారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం ఆసుపత్రి వెలుపల మీడియాతో మాట్లాడుతూ... ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదం కలచివేసిందని చెప్పారు. మృతుల కుటుంబాలకు రూ. కోటి చొప్పున పరిహారం అందజేస్తామని తెలిపారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ. 50 లక్షలు, స్వల్ప గాయాలైన వారికి రూ. 25 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 60 రోజులు మాత్రమే అవుతోందని... ఈ ప్రమాదానికి ఎవరు కారణమని ప్రశ్నించారు. వైసీపీ తప్పులు చేసి... ఇప్పుడు తమ ప్రభుత్వాన్ని విమర్శిస్తోందని మండిపడ్డారు.

### హైదరాబాద్ ఈడీ కార్యాలయం ఎదుట

## ధర్నాలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: ప్రముఖ పారిశ్రామికవేత్త అదానీకి వ్యతిరేకంగా ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు టీపీసీసీ అధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. కేంద్ర సంస్థల్ని తమ గుప్పిట్లో పెట్టుకొని కొందరికి మాత్రమే లబ్ధి చేకూరేలా ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వ్యవహరిస్తున్నారని, ముఖ్యంగా అదానీకి లబ్ధి చేకూరుస్తున్నారని, దీనిని నిరసిస్తూ దేశంలోని అన్ని ఈడీ కార్యాలయాల ఎదుట కాంగ్రెస్ పార్టీ గురువారం నాడు ఆందళనలు నిర్వహించింది.






## రేవంత్‌పై బీజేపీ పరువునష్టం దావా..

- నోటీసులు పంపిన ప్రత్యేక కోర్టు
- బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఎత్తివేస్తుందని ఎన్నికల సభలో రేవంత్ అన్నారని ఆరోపణ
- ప్రజల్లో గందరగోళం, పార్టీపై అపనమ్మకం కలిగేలా రేవంత్ వ్యాఖ్యలు ఉన్నాయన్న బీజేపీ నేత కాసం
- సీఎం ఎప్పుడు తమ ముందుకు రావాలో నేడు నిర్ణయించనున్న న్యాయస్థానం మిగతా..2లో

# సొంత జిల్లా నుంచి ప్రక్షాళన షురూ..!



ఎక్కడ నష్టపోకుండా పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ముందడుగులు

నాలుగు నెలల పార్టీ కోసం కష్టపడాలని ప్రతి ఒక్కరికి సూచించినట్లు తెలుస్తోంది

అమరావతి : ఇటీవల జరి గిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ చాలా వ్యూహాత్మకంగా ముందుగా సొంత ఇంటిని చక్కదిద్దుకునే పనిలో జగన్ ఉన్నారు. అందుకే సొంత జిల్లాల నుంచే ప్రక్షాళన షురూ చేశారు. ముందుగా కడప, అన్నమయ్య జిల్లాల ఇంచార్జ్‌లను మార్చి తనదైన శైలిలో రాజకీయాలను మొదలుపెట్టారు. మొదట సొంత జిల్లాను చక్కదిద్దుకోగలిగితే, మిగతా..2లో

# సొంత జిల్లా నుంచి ప్రక్షాళన షురూ..!

మొదటి పేజి తరువాయి



రాష్ట్రంలోని మిగిలిన క్యాడర్ అంతా చక్కదిద్దుకుంటుందని జగన్ భావిస్తున్నారట. ఈ క్రమంలోనే తన సొంత జిల్లా నేతలకు దిశానిర్దేశం చేసినట్టు తెలుస్తుంది. ఉమ్మడి కడప జిల్లా వైసీపీకి కంచుకోటగా ఉండేది. అయితే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఈ కోటకు బీటలు బారాయి.. ఉమ్మడి కడప జిల్లాలోని 10 నియోజకవర్గాలలో మూడు అంటే మూడు స్థానాల్లో మాత్రమే వైసీపీ గెలుచుకోగలిగింది. ఇంతవరకు ఇలాంటి పరాభవాన్ని ఎప్పుడూ చెవిచూడలేదు. గతంలో వైఎస్ హయాంలో కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా ఉన్న ఉమ్మడి కడప జిల్లా, వైఎస్ మరణానంతరం వైఎస్ జగన్ పెట్టిన వైసీపీకి కంచుకోటగా మారింది. అయితే రెండు దఫాలుగా తమ సత్తాను చాటి, కడప జిల్లాలో తమకు ఎదురు లేదు అంటూ నిలిచిన వైసీపీ నేతలు ఈసారి చతికిలాపడక తప్పలేదు. ఎన్డీయే కూటమి హవాకు వైసీపీ తోక ముడిచింది. కేవలం మూడు అంటే మూడు సీట్లు మాత్రమే గెలుచుకొని తమ పట్టును కోల్పోయింది. అందుకే జగన్ పార్టీలో ఏ విధమైన ఇబ్బందులు రాకుండా ముందుగా నేతలలో ధైర్యాన్ని నింపే పనిలో పడ్డారు. దానికోసం జిల్లాలో ప్రక్షాళన మొదలుపెట్టారు. ఇందులో భాగంగానే ఆగస్ట్ 21వ తేదీన జిల్లాలోని ముఖ్య నేతలు కార్యకర్తలకు ఫోన్లు చేసి తాడేపల్లికి రమ్మన్నారు. ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన జడ్పీ చైర్మన్ పదవిని టీడీపీ కొట్టుకుపోకుండా ముందస్తుగా చర్యలు తీసుకుని వెంటనే జడ్పీ చైర్మన్ ని నియమించారు. భీమటం చెందిన జడ్పిటిసి రామ గోవిందరెడ్డిని జడ్పీ చైర్మన్‌గా ఖరారు చేశారు. ఇక మిగిలినవి జిల్లా అధ్యక్ష పదవులు ఇందులో గతంలో కడప జిల్లా అధ్యక్షుడిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన సురేష్ బాబు ఉండగా, అన్నమయ్య జిల్లాకు రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షుడిగా ఉన్నారు. అయితే వీరి ఇరువురిని ఇప్పుడు మారుస్తూ జగన్ నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగానే కడప జిల్లాకు సొంత మేనమామ, కమలాపురం మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డిని జిల్లా పార్టీ అధ్యక్షుడిగా నియమించారు. అలాగే ఆయన కుమారుడు నరేన్ రామానుజన్ రెడ్డిని కమలాపురం ఇంచార్జ్‌గా నియమిస్తూ జగన్ నిర్ణయం తీసుకున్నారు. అలాగే అన్నమయ్య జిల్లా అధ్యక్షుడిగా ఉన్న శ్రీకాంత్ రెడ్డిని అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించి రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిని జిల్లా అధ్యక్షులుగా నియమించారు. అయితే ఇప్పుడు రెండు జిల్లాలను కూడా రెడ్లకు కేటాయించడం విశేషం. అంతేకాకుండా కడప నగరంలో బీసీ నేతగా వైఎస్ కుటుంబానికి ఎంతో సన్నిహితుడిగా ఉన్న సురేష్ బాబును కాదని కమలాపురం మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డికి అధ్యక్ష పదవి కట్టబెట్టారు. అయితే అన్నమయ్య జిల్లా మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డికి అలాగే కడప జిల్లా మాజీ అధ్యక్షుడు సురేష్ బాబుకి ఇద్దరికీ కూడా పార్టీలో రాష్ట్ర నాయకత్వంలో సంచిత స్థానాలు కల్పించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. శ్రీకాంత్ రెడ్డికి అలాగే సురేష్ బాబుకి ఇద్దరికీ కూడా రాష్ట్ర విభాగంలో మంచి స్థానాలు ఇస్తామని హామీ తోనే కడప జిల్లా, అన్నమయ్య జిల్లాల అధ్యక్షులను మార్పు చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే జిల్లాకు సంబంధించిన నేతలు అధినేత జగన్‌తో సమావేశమై కార్యాచరణ రూపొందించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ప్రతి ఒక్క నేతతో జగన్ ప్రత్యేకంగా మాట్లాడుతూ పార్టీని పార్టీ భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత నాయకులపై ఉందని దిశానిర్దేశం చేశారు. రానున్న నాలుగు నెలల పార్టీ కోసం కష్టపడాలని ప్రతి ఒక్కరికి సూచించినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా పార్టీని మరింత బలోపేతం చేయాలి అంటే ముందు సొంత జిల్లా నుంచే మార్పులు చేర్పులు చేస్తే గాని పార్టీ బలోపేతం కాదు అనే ఉద్దేశంతోనే వైఎస్ జగన్ తనదైన శైలిలో రాజకీయం మొదలుపెట్టారని స్థానిక నేతలు అంటున్నారు. ఘోర పరాజయం పొందిన తరువాత పార్టీ ప్రక్షాళన చేయకపోతే చాలా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్న నేపథ్యంలో సొంత జిల్లా నుంచి ప్రక్షాళన మొదలుపెట్టినట్లు తెలుస్తోంది.

# గ్రూప్ 1 పరీక్షపై మంత్రి లోకేష్‌కు మరో మంత్రి కీలక వినతి..!

మంగళిరి :ఏపీపీఎస్సీ గ్రూప్ 1 పరీక్ష రాసిన విద్యార్థుల ఎంపికకు సంబంధించి వైద్యారోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు కీలక విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో విద్యార్దులతో పాటు పలు వర్గాల నుంచి వినతులు వస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడంతో ఇవాళ వైద్యారోగ్యమంత్రి సత్యకుమార్ యాదవ్ స్వయంగా ఎక్స్ లో ఓ పోస్టు పెట్టారు. మంత్రి నారా లోకేష్ జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు.గ్రూప్-2 తరహాలోనే ఏపీపీఎస్సీ గ్రూప్-1కు 1:100 విధానాన్ని అమలు చేయాలని అభ్యర్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారని వైద్యమంత్రి సత్యకుమార్ యాదవ్ తన ట్వీట్ లో తెలిపారు. 2020 %డ%2023 మెయిన్ పరీక్షల నిర్వహణలో గత ప్రభుత్వంలో పారదర్శకత లేకపోవడం, సిలబస్ పేరుతో గందరగోళం, గ్రూప్ 2 మరియు గ్రూప్ 1 ప్రిలిమ్స్ మధ్య తక్కువ సమయం.. ప్రశ్నపత్రంలో అనువాద సమస్యలు తలెత్తాయని గుర్తుచేశారు.గత నోటిఫికేషన్ మరియు గ్రూప్ 2 తో పోలిస్తే తక్కువ పోస్టులు ఉన్నందున గ్రూప్-1 ఫలితాలకు 1:50 విధానాన్ని అమలు చేయడం వల్ల తెలుగు మాధ్యమం విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరగడానికి ఆస్కారం ఉందని ఆయన తెలిపారు. దీన్ని పరిగణలోకి తీసుకుని గ్రూప్ 1 అభ్యర్థుల సమస్యకు సానుకూలమైన పరిష్కారాన్ని ఇచ్చే అంశాన్ని పరిశీలించగలరంటూ మంత్రి నారా లోకేష్ ను ట్యాగ్ చేస్తూ సత్యకుమార్ యాదవ్ ట్వీట్ చేశారు.

# కోల్ కత్తా డాక్టర్ రేప్..

మొదటి పేజి తరువాయి

హత్యకు గురైన విషయం తెలిసిందే. 36 గంటల కఠినమైన షిఫ్ట్ మధ్య విశ్రాంతి తీసుకోవడానికి ఆమె సెమనార్ హాల్ లోనికి వెళ్లిన సమయంలో ఈ హత్యాచారం చోటు చేసుకుంది. ఈ దారుణ హత్యకు పాల్పడిన సంజయ్ రాయ్ అనే పౌర వాలంటీర్ ను కోల్ కతా పోలీసులు అరెస్టు చేశారు.నేరం జరిగిన రెండు రోజుల తర్వాత రాజీనామా చేసిన మెడకల్ కాలేజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్ ను సీబీఐ చాలా రోజులుగా విచారిస్తోంది. ట్రైనీ డాక్టర్ హత్య గురించి తెలియగానే మీరు ఏం చేశారని ఘోష్ ను సీబీఐ ప్రశ్నించింది. హత్య గురించి సమాచారం రాగానే, డాక్టర్ సందీప్ ఘోష్ ముందుగా ఎవరిని సంప్రదించాడనే విషయాన్ని కూడా ఆరా తీసింది. మృతదేహాన్ని అప్పగించే ముందు బాధితురాలి తల్లిదండ్రులను మూడు గంటల పాటు ఎందుకు నిరీక్షించారని డాక్టర్ ను ప్రశ్నించింది. ఆర్జీ కర్ ఆసుపత్రిలోని సెమినార్ హాల్ పక్కనే ఉన్న గదుల పునరుద్ధరణకు అనుమతి ఇవ్వడంపై కూడా ఆయనను ప్రశ్నించారు.సందీప్ ఘోష్ ను పలు దఫాలుగా దాదాపు 60 గంటల పాటు సీబీఐ ప్రశ్నించింది. ఆయన సమాధానాల్లో తేడాలున్నాయని గుర్తించిన సీబీఐ, ఆయనకు పాలిగ్రాఫ్ టెస్ట్ చేయాలని భావిస్తోంది. ఈ కేసులో నిందితుడు సంజయ్ రాయ్ కు పాలిగ్రాఫ్ పరీక్ష నిర్వహించేందుకు సీబీఐ ఇటీవల స్థానిక కోర్టు నుంచి అనుమతి పొందింది.ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదులో జాప్యం జరగడంపై సుప్రీంకోర్టు మంగళవారం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని తప్పుబట్టింది. హత్య జరిగిన తర్వాత సందీప్ ఘోష్, ఆసుపత్రి యాజమాన్యం ఏమి చేస్తున్నారని ప్రశ్నించింది. ఘోష్ ఈ హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించడానికి ప్రయత్నించాడని కోర్టు పేర్కొంది.

# బ్యాంకులను రైతుల కోసం జాతీయం చేశారు ఇందిరాగాంధీ

మొదటి పేజి తరువాయి



రైతుల ముసుగులో బీఆర్ఎస్ ధర్నా లు. ఏ రైతుకు మాఫీ కాకున్నా..కలక్టర్ కార్యాలయం లో కౌంటర్ పెట్టిన. 18 వేల కోట్లు రైతుల ఖాతాలో వేశాం. కేటీఆర్%ా% తప్పుడు మాటలు మానుకో మాది ప్రజా పాలన రైతులకు..ప్రజలకు అందుబాటులో ఉన్నాం. రోజూ మేము 18 గంటలు ప్రజల మధ్యనే ఉంటున్నాం. ధర్నా చేయాల్సిన అవసరం ఏముంది. ప్రజల్ని పట్టించుకోకుండా ఉన్నారు మీరు. కాకుల లెక్క. గద్దల లెక్క పిక్కుతున్నది వీళ్లే కదా. కేటీఆర్..హరీష్ లాంటి సన్నాసులు కదా మిమ్మల్ని దోచుకుంది. వాళ్ళు మిమ్మల్ని మోసం చేయడానికి వస్తున్నారు. పదేళ్లలో మీరు ఎంత మాఫీ చేశారు.. మేము ఎంత చేశామో చర్చకు సిద్ధం. నెక్ట మా జగ్గన్న నే చూసుకుంటారు. సోషల్ మీడియా నీ నమ్ముకున్న మోడీ ఏమయ్యారు. మీరు అంతే ఐతరు 400 గెలుస్త అని మోడీ ప్రచారం చేసుకున్నారు..ఏమైంది. వచ్చే ఎన్నికల్లో 39 లో 9 కూడా రావు' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## బీఆర్ఎస్ సన్నాసులను నమ్ముకుంటే అంతే సంగతులు

బీఆర్ఎస్ పార్టీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి ఫైర్ అయ్యారు. ఆ పార్టీని నమ్ముకుని ఆగం కావొద్దని రైతులకు సూచించారు. రూ. 2 లక్షల రైతు రుణమాఫీకి కాంగ్రెస్ ప్రభుత్వం 100 శాతం కట్టుబడి ఉందని చెప్పారు. అర్హులైన ప్రతి రైతుకు న్యాయం చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల కొందరికి రుణమాఫీ జరగలేదని... త్వరలోనే ప్రతి రైతు రుణం మాఫీ అవుతుందని చెప్పారు. రుణమాఫీ కానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని... రాష్ట్రంలో మన ప్రభుత్వం అధికారంలో ఉందనే విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలని అన్నారు. రైతుల విషయంలో కొందరు దొంగ దీక్షలు చేస్తున్నారని రేవంత్ మండిపడ్డారు. సన్నాసులను నమ్ముకుని రైతులు రోడ్డెక్కాల్సిన అవసరం లేదని... మీ సమస్యలను వినేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. పదేళ్లు దోచుకున్నవాళ్లను, ఆరు నెలల క్రితం బొంద పెట్టినవాళ్లను మళ్లీ గ్రామాల్లోకి ఎందుకు రానిస్తున్నారని ప్రశ్నించారు. సోషల్ మీడియాలో బీఆర్ఎస్ పార్టీ అబద్ధాలను ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. రుణమాఫీ విషయంలో కేటీఆర్ పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని విమర్శించారు. రూ. లక్ష రుణమాఫీ చేసేందుకే బీఆర్ఎస్ ప్రభుత్వం ఆపసోపాలు పడిందని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు.

# విగ్రహాల చుట్టూ తిరుగుతోన్న తెలంగాణ రాజకీయం..



హైదరాబాద్ : మొన్న రాజీవ్ గాంధీ, నిన్న తెలంగాణ తల్లి, నేడు వాజ్‌పేయ్ ఇలా తెలంగాణలోని మూడు ప్రధాన పార్టీలు సచివా లయంలో విగ్రహాల ఏర్పాటుపై పోటా పోటీ ప్రకటనలు చేస్తుంటే.. అసలు అక్కడ రాజకీయ నాయకుల విగ్రహాలు వద్దే వద్దంటూ షాకిచ్చారు ఓ బీజేపీ ఎమ్మెల్యే. తెలంగాణ సచివాలయంలో మా నాయకుడు రాజీవ్ విగ్రహం పెడతామని కాంగ్రెస్ అంటే.. మేం అధికారంలోకి వచ్చాక ఆ విగ్రహాన్ని తొలగించి తెలంగాణ తల్లి విగ్రహం పెడతామని కౌంటర్ ఇచ్చింది బీఆర్ఎస్. మీరు మీరు విగ్రహాలు పెట్టుకుంటూ ఉంటే మేం చూస్తూ ఊరుకోవాలా అంటూ బీజేపీ లైన్లోకి వచ్చేసింది. అక్కడ మాజీ ప్రధాని వాజ్ పేయ్ విగ్రహం పెట్టాలని మాకూ ఉంది కానీ మేం ఇప్పుడు ఆ చర్చ పెట్టడంలేదంటోంది. ఇలా గత కొంత కాలంగా తెలంగాణలో రాజకీయం మొత్తం విగ్రహాల చుట్టూనే నడుస్తోంది. తెలంగాణ సచివాలయం పరిసరాల్లో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, పి.వి నరసింహారావు విగ్రహాలు ఉన్నాయి. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహం ఇక్కడ లేకపోవడం లోటుగా ఉందని సచివాలయంలో ఆయన విగ్రహం ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి సచివాయంలో రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టేందుకు ఏర్పాట్లు కూడా




చేస్తున్నారు. రాజీవ్ విగ్రహం ఏర్పాటుపై సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేసిన వెంటనే రియాక్టయ్యారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ఆలస్యం చేసి వందలాది అమరవీరుల ప్రాణాలు బలిగొన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన రాజీవ్ గాంధీ విగ్రహా ఏర్పాటును వ్యతిరేకిస్తున్నామని ప్రకటించారు. మరో నాలుగేళ్లలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని.. అప్పుడు సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహం తొలగించి ఆ స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహం పెడతామన్నారు కేటీఆర్. రుణమాఫీ అంశంపై ప్రజల్లో చర్చ జరగకుండా ప్రజలను పక్కదారి పట్టించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి విగ్రహ రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు బండి సంజయ్. విగ్రహాల మీద జరుగుతున్న చర్చ అనవసరమని సచివాలయంలో వాజ్‌పేయి విగ్రహం పెట్టాలని మాకు కూడా ఉందని..ఎవరి విగ్రహం పెట్టాలో ప్రజలనే అడుగుదామని ఆయన అన్నారు. సచివాలయంలో వై నాట్ వాజ్‌పేయి విగ్రహం అని బండి సంజయ్ అంటే.. దానికి పూర్తి విరుద్ధంగా అసలు రాజకీయ నాయకుల విగ్రహాలే అవసరం లేదంటూ షాకిచ్చారు బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి. వీలైతే నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం లేదా, తెలంగాణ సస్యశ్యామలంగా ఉండటానికి కారణమైన రాణి రుద్రమదేవి విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు రాకేష్ రెడ్డి. మొత్తానికి సచివాయలంలో విగ్రహాల ఏర్పాటుపై తెలంగాణలోని మూడు ప్రధాన పార్టీల ప్రకటనలు చూస్తుంటే కాదేది రాజకీయాలకు అనర్హం అనే విషయం రుజువవుతోంది.

# లేట్ చేస్తే అక్కడికి నేనే వెళ్తా

మొదటి పేజి తరువాయి

ప్రజల భద్రతకు ఒక భరోసా ఇచ్చేలా పోలీసు శాఖ పనిచేయాలని.... పూర్తి స్థాయి శాంతి భద్రతలతో మళ్లీ ప్రశాంతమైన రాష్ట్రంగా ఏపీ కనిపించాలని సీఎం అన్నారు. రాజకీయ ముసుగులో ఎవరైనా అరాచకాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరించాలని సీఎం అన్నారు. హెూం శాఖపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. హెూంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ ద్వారాకా తిరుమల రావుతో పాటు పోలీసు శాఖలోని ఉన్నతాధికారులు పాల్గొన్నారు.2014-19 పోల్చితే 2019-24లో క్రైం రేట్ 46 శాతం పెరిగిందని అధికారులు వివరించారు. 2014-19 తో పోల్చుకుంటే 2019-23 మధ్య కాలంలో మహిళలపై నేరాలు 35.91 శాతం, మహిళల అదృశ్యం కేసులు 84.83 శాతం, సైబర్ నేరాలు 134.43 శాతం పెరిగాయని తెలిపారు. అలాగే గంజాయి, డ్రగ్స్ కేసులు 107.89 శాతం, చిన్న పిల్లలపై నేరాలు 151.88 శాతం పెరిగాయని వెల్లడించారు. గత ప్రభుత్వ తీరుతో పోలీసు శాఖ ఎలా నిర్వీర్యమైందో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పోలీసు శాఖలో ఆయా విభాగాలకు ఇవ్వాల్సిన చిన్న చిన్న ఆర్థిక మొత్తాలను కూడా చెల్లించకపోవడం వల్ల పోలీసులు, పోలీసు శాఖ ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. పోలీసు శాఖ వద్ద 143 డ్రోన్లు ఉంటే అందులో 88 పనిచేస్తున్నాయని తెలిపారు. బాడీ వోర్న్ కెమెరాలు 1250 ఉంటే 444 మాత్రమే పనిచేస్తున్నాయని వివరించారు. లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టంలో 1180 కెమేరాలకు గాను కేవలం 317 మాత్రమే పనిచేస్తున్నాయని, రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న 14,712 సీసీ కెమేరాల్లో 2371 కెమేరాలు పనిచేయడం లేదని వివరించారు. ఆటోమేటెడ్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టం కూడా పనిచేయడం లేదని తెలిపారు. వీటన్నింటినీ తిరిగి వాడుకలోకి తెచ్చేందుకు అవసరమైన రూ. 30 కోట్లు నిధులు కూడా గత ప్రభుత్వం ఇవ్వలేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. యాన్యువల్ మెయింటనెన్స్ ఛార్జీలు చెల్లించకపోవడం వల్ల చాలా సేవలు అందుబాటులో లేకుండా పోయాయని....వీటి వల్ల నేర విచారణలో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. పోలీసు విభాగంలో 2014-19 మధ్య 5215 వాహనాల కొనుగోలుకు రూ.221.8 కోట్లు ఖర్చు చేస్తే వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.67.3 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. కాలం చెల్లిన వాహనాలతో పోలీసు శాఖ ఇబ్బంది పడుతోందని...ప్రస్తుతం 2812 వాహనాల కోసం రూ.281 కోట్లు బడ్జెట్ అవసరమని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ పోలీసు శాఖను మళ్లీ గాడిలో పెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయా వ్యవస్థల్లో పరికరాల నిర్వహణ ఖర్చులకు ఎప్పటి నుంచో పెండింగులో ఉన్న రూ.10 కోట్లు వెంటనే విడుదల చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా సీసీ కెమేరాల ఏర్పాటులో పెండింగులో ఉన్న రూ.11 కోట్ల బిల్లులు కూడా మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. పోలీస్ శాఖను ఆధునికీకరించే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వాటాగా రూ.61 కోట్లు విడుదల చేయడానికి కూడా సీఎం ఆమోదం తెలిపారు. గత ప్రభుత్వం పోలీసులను క్షక్ష సాధింపులకు, ప్రజల, రాజకీయ పార్టీల అణిచివేతకు ఉపయోగించుకుంది కానీ.....పోలీసు శాఖ సామర్థ్యం మాత్రం పెంచేలేదని అన్నారు. నేర పరిశోధనలో కీలకమైన ఫింగర్ ప్రింట్ వంటి విభాగాలకు, పరికరాలకు కనీసం రూ.10 కోట్లు యాన్యువల్ మెయింటనెన్స్ చార్జెస్ చెల్లించకపోవడంపై ముఖ్యమంత్రి విస్మయం వ్యక్తం చేశారు.

# బొత్సకు డబుల్ బొనాంజా.. ఎమ్మెల్సీగా ఏకగ్రీవం

మొదటి పేజి తరువాయి

శాసనమండలి ఛైర్మన్ మోషేన్ రాజు.. ఇవాళ తన చాంబర్‌లో బొత్స సత్యనారాయణతో ఎమ్మెల్సీగా ప్రమాణం చేయించారు. ఇక ఈ విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారంలో ఉన్న తెలుగుదేశం జనసేన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి పోటీ చేయలేదు. దీంతో వైసీపీ తరఫున నామినేషన్ వేసిన బొత్స సత్యనారాయణ ఒక్కరే బరిలో నిలవడంతో ఆయననే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఇక బొత్స సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎమ్మెల్సీగా ఎన్నికైనందున ఆయనను వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అభినందించారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత.. ప్రమాణ స్వీకారం చేయడానికి ముందు క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా వైఎస్ జగన్‌ను బొత్స సత్యనారాయణ కలిశారు. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్రతిపక్ష నేతగా బొత్స సత్యనారాయణ నియామకం అయ్యారు. ఇప్పటివరకు ఫ్లోర్ లీడర్‌గా ఉన్న ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి.. తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు మండలి ఛైర్మన్ మోషేన్ రాజుకు లేఖ రాశారు. ఈ క్రమంలోనే బొత్స సత్యనారాయణను శాసనమండలి పక్షనేతగా నిర్ణయిస్తూ వైసీపీ అధిష్ఠానం లేఖ ఇవ్వనుంది.చంద్రబాబు మెడలు వంచక తప్పలేదు.. అందుకే తగ్గారు.. వైఎస్ జగన్ మరోవైపు.. ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత బొత్స సత్యనారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. రాబోయే కాలంలో ఉత్తరాంధ్ర ప్రాంతం.. విశాఖ ఒకేలా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రస్తుతానికి వైసీపీది 3 రాజధానుల విధానమేనని తేల్చి చెప్పారు. 3 రాజధానుల విషయంపై తమ పార్టీ విధానం మార్చాలనుకుంటే.. తమ అధినేత వైఎస్ జగన్‌తో మాట్లాడి చర్చించుకుంటామని బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. ఒకవేళ తమ పార్టీ విధానం మారితే చెబుతామని ఆయన వెల్లడించారు.

# వచ్చేనెల 11 నుంచి ఉచిత ఇసుక

మొదటి పేజి తరువాయి

ఈ మెయిల్ dmgapsandcomplaints@yahoo.com ను అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. ఇసుక విధానంపై బుధవారం సచివాలయంలోని తన కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్, మైనింగ్ శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఐవీఆర్ఎస్ విధానం ద్వారా ఉచిత ఇసుక విధానంపై అభిప్రాయ సేకరణ చేయాలని సూచించారు. ఇసుక రవాణ ఛార్జీలను నిర్ణయించి ఆ వివరాలను ప్రజలకు తెలిసేలా చేయాలని అధికారులను ఆదేశించారు.

కలెక్టర్లు రోజూ నివేదికలివ్వాలి..

ఇక ఉచిత ఇసుక సరఫరాపై ప్రతిరోజూ జిల్లా కలెక్టర్లు నివేదికలు ఇవ్వాలని, అక్రమ తవ్వకాలు, రవాణాను కట్టడిచేసే బాధ్యత వారిదేనని చంద్రబాబు స్పష్టంచేశారు. ఇసుక వినియోగదారుల బుకింగ్, రవాణా వ్యవస్థలను మరింత సులభతరం చేసేలా ప్రణాళికలు సిద్ధంచేయాలని, స్టాక్ పాయింట్ల వద్ద రద్దీని నివారించాలన్నారు. బుకింగ్ ఇన్వాయిస్ లేకుండా లారీలు స్టాక్ పాయింట్ల వద్దకు వెళ్లకుండా చూడాలని.. వాటి తనిఖీ కోసం స్టాక్ పాయింట్ల వద్ద చెక్ పోస్టులు ఏర్పాటుచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా, డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వెంటనే మార్గదర్శకాలు జారీ : సీఎస్

ఇక నూతన ఇసుక విధానానికి సంబంధించిన మార్గదర్శకాలను వెంటనే జారీచేస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ వెల్లడించారు. సీఎం సమీక్షకు ముందు ఆయన జిల్లా కలెక్టర్లు, గనుల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇసుక రీచ్‌ల వారీగా ఇసుక తవ్వకం, రవాణాకు సంబంధించిన ధరలను కలెక్టర్లు నిర్ధారించాలని, అంతకుమించి విక్రయించినట్లు ఫిర్యాదులొస్తే సహించేదిలేదని ఆయన స్పష్టంచేశారు. అంతేగాక.. ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసిన వాహనాలకు ఏ తేదీన ఏ సమయంలో ఇసుకను తీసుకువెళ్లాలనేది స్పష్టంగా స్లాట్లు కేటాయించాలన్నారు.

ఇసుక వాహనాలకు ప్రత్యేక నెంబరు..

గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్‌కుమార్ మీనా మాట్లాడుతూ.. గురువారం జిల్లాల్లోని ట్రాన్సుపోర్టర్లు అందరినీ పిలిచి ఇసుక రవాణాకు వినియోగించే వాహనాలకు ఒక ప్రత్యేక యూనిక్ నంబరును కేటాయించాలని చెప్పారు. ఆ వాహనాలు మాత్రమే ఇసుక రవాణాకు ఉపయోగించాలని స్పష్టంచేశారు. అలాగే, ప్రతి రీచ్ వద్ద పోలీస్ చెక్‌పోస్టును ఏర్పాటుచేయాలని ఎస్పీలను ఆదేశించారు. ఇసుక విధానానికి జేసీని కంట్రోలింగ్ అధికారిగా నియమించాలన్నారు. ఇసుక అక్రమ రవాణా, అక్రమ మైనింగ్ వంటివి ఎక్కడ జరిగినా అందుకు ఆయా జిల్లా కలెక్టర్, ఎస్పీలే బాధ్యత వహించాల్సి ఉంటుందని ముకేశ్‌కుమార్ మీనా స్పష్టంచేశారు.

# ఇలాంటి తాటాకు చప్పళ్లకు తెలంగాణా భయపడదు

హైదరాబాద్: ప్రజాపాలనలో ప్రశ్నించటమే పాపమా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. రైతులు, విద్యార్థులు, జర్నలిస్టులు, ప్రజా ప్రతినిధులు ఎవరు ప్రశ్నించినా.. అయితే పోలీసులు లేదంటే మీ గుండాలను ప్రయోగిస్తారా అని ప్రశ్నించారు. హామీలు అమలు చేయాలంటే బెదిరింపులు, బ్లాక్ మెయిళ్లు, దాడులు, కేసులు పెట్టడమేంటని మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యమంటే ఆనాటి ఎమర్జెన్సీని అప్రకటితంగా అమలు చేయటమేనా అని ప్రశ్నించారు. ఇలాంటి తాటాకు చప్పళ్లకు తెలంగాణా భయపడదని కేటీఆర్ స్పష్టం చేశారు. గుర్తు పెట్టుకో మిస్టర్ చీ(ప్)ఫ్ మినిస్టర్ ఎంత అణిచివేస్తే అంత ఎదురు తిరుగుతామని హెచ్చరించారు. ఏడాది కూడా తిరగకముందే ఇంత ఫ్రస్టేషనా? అని ప్రశ్నించారు. ఇది ఆరంభమే అని ముందున్నది ముసళ్ల పండగ అని వ్యాఖ్యానించారు. రుణమాఫీ పై ప్రశ్నిస్తేనే బెదిరిపోతున్నారు, భయపడుతున్నారని.. ఇంకా మీ ఆరు గ్యారంటీలు 420 హామీల గురించి అడిగితే ఏమైపోతారో అని ఎద్దేవా చేశారు. పరిపాలన అంటే పచ్చి బూతులు, పిచ్చి మాటలు అనుకున్నావా అని కేటీఆర్‌ను నిలదీశారు. పూర్వాశ్రమంలో ప్రవర్తించినట్లే ప్రవరిస్తే అందలమెక్కించటానికి ఇది కాంగ్రెస్ పార్టీ కాదు తెలంగాణ అని అన్నారు. నువ్వు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు ప్రజలు నిన్ను వదలరని అన్నారు. వారికి బీఆర్ఎస్ అండగా ఉంటదని.. వెంటాడుతది.. వేటాడుతదని స్పష్టం చేశారు. ఈ దాడులు, దౌర్జన్యాలు, కేసులు, బెదిరింపులు బీఆర్ఎస్ కు కొత్త కాదని కేటీఆర్ అన్నారు. నీకన్నా తీస్ మార్ ఖాన్ లే ఇలాంటి ఎన్నో ప్రయత్నాలు చేసి ఆగమైపోయిన్రు అని రేవంత్ రెడ్డికి గుర్తుచేశారు. కాంగ్రెస్ కు ఇచ్చిన హనీమూన్ సమయం అయిపోయిందని తెలిపారు. ఇక ప్రజా క్షేత్రంలో మిమ్మల్ని కడిగేసేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించారు. ఇంకా కేసులే పెట్టుకుంటావో తల పట్టుకుంటావో ఛాయిస్ నీకే అని తెలిపారు. అధికార పక్షమైనా ప్రతి పక్షమైన ప్రజల కోసం తమ పోరాటం మాత్రం ఆగదని పేర్కొన్నారు.

# రేవంత్‌పై బీజేపీ పరువునష్టం దావా..

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై పరువు నష్టం కేసు నమోదైంది. మేలో జరిగిన లోక్‌సభ ఎన్నికల సందర్భంగా తమపై అబద్ధాలు ప్రచారం చేశారంటూ బీజేపీ పరువు నష్టం దావా వేసింది. దీనిపై హైదరాబాద్‌లోని ప్రజాప్రతినిధుల కోర్టు సీఎంకు నోటీసులు పంపింది. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఎత్తివేస్తుందంటూ రేవంత్‌రెడ్డి అబద్ధాలు ప్రచారం చేశారని బీజేపీ ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఈ ప్రచారంలో నిజం లేనప్పటికీ ప్రజల్లో పార్టీపై అపనమ్మకం, గందరగోళం ఏర్పడ్డాయని పేర్కొన్నారు. మే 4న కొత్తగూడెం సభలో రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారని తెలిపారు. వెంకటేశ్వర్లు తరపున కోర్టుకు హాజరైన న్యాయవాది హంసా దేవినేని మాట్లాడుతూ.. పరువు నష్టం కేసులో రేవంత్‌రెడ్డికి కోర్టు నోటీసులు జారీచేసిందని, ఆయన కోర్టుకు ఎప్పుడు రావాలన్న విషయాన్ని న్యాయస్థానం నేడు నిర్ణయిస్తుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లను బీజేపీ ఎత్తివేస్తుందన్న రేవంత్ వ్యాఖ్యలపై ప్రజాప్రతినిధుల చట్టం ప్రకారం పరువు నష్టం కేసు పెట్టినట్టు వివరించారు.

# హైదరాబాద్ ఈడీ కార్యాలయం ఎదుట ధర్నాలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

ఇందులో భాగంగా రేవంత్ రెడ్డి హైదరాబాద్ ఈడీ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... అదానీ వ్యవహారాన్ని చట్టసభల్లో రాహుల్ గాంధీ బయటపెట్టారన్నారు. భారత్‌కు రూ.183 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని, ఇందులో 16 మంది ప్రధానులు చేసిన అప్పుల కంటే ప్రస్తుత ప్రధాని మోదీ రెండింతలు అప్పుచేశారని విమర్శించారు. తన పరివారాన్ని కాపాడుకోవడానికే ఆయన ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దేశాన్ని మోదీ, అమిత్ షా, అదానీ, అంబానీ చెరబట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదానీ మెగా కుంభకోణంపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. సెబీ చైర్ పర్సన్ అక్రమాల పైనా జేపీసీ వేయాలన్నారు. ఇప్పుడు తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఉందన్నారు. కాగా, ఈ ఆందోళనలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి సత్యం విజయం సాధిస్తుందని ప్లకార్డును ప్రదర్శించారు.

## అదానీ ఆస్తులపై ఈడీకి ఫిర్యాదు

సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ధర్నా అనంతరం అదానీ ఆస్తుల వ్యవహారంపై ఈడీ అధికారులకు ఫిర్యాదు చేశారు. అదానీ కుంభకోణంపై విచారణ జరపాలని వినతిపత్రం ఇచ్చారు.

# మొక్క నాటుదాం...అమ్మ పేరు మీదా

-ఎంపీడీఓ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో



కల్లూరు - ప్రభాత సూర్యుడు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చెపట్టిన కార్యక్రమం స్వచ్ఛదనం - పచ్ఛధనం ఈ కార్యక్రమం లో భాగంగా కల్లూరు పట్టణ నూతన బస్టాండ్ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం కల్లూరు మండల ఎంపీడీఓ అధ్యక్షతన ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభా సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఈ కార్యక్రమం లో పాల్గొని నూతన బస్టాండ్ ఆవరణలో మొక్కలు నాటినారు. ఈ కార్యక్రమం కల్లూరు మండల మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నిరజా ప్రభాకర్ చౌదరి, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఈఓ నాగేశ్వర్ రావు, జె ఈ పుల్లారావు, ఆషా వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్ కల్లూరు మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాగం ప్రభాకర్ చౌదరి,ఏనుగు సత్యం బాబు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి శివకుమార్ నాయక్, రాష్ట్ర మహిళా మండలి అధ్యక్షురాలు యనమల రుక్మిణి,ఆళ్ళకుంట నరసింహారావు, మట్టా రామకృష్ణ, కాంగ్రెస్ సాంబ, జాతీయ బీసీ సంక్షేమ సంఘ ఖమ్మం జిల్లా యుజన విభాగ ఉపాధ్యక్షలు పరిమి భరత్ తురాబ్ ఆలి, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ తల్లి గుడి ప్రతిష్టా కార్యక్రమం

-ముత్యాలమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో



కల్లూరు -ప్రభాత సూర్యుడు: గురువారం మండలం పరిధిలో గల ముగ్గ వెంకటాపురం గ్రామం పంచాయితీ శివారు మీదగా హైదరాబాద్ నుంచి దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారి నిర్మాణం లో భాగంగా ముగ్గువెంకటాపురం గ్రామంలో పురాతన ముత్యాలమ్మ గుడి తొలిగించడం జరిగింది. గ్రామం పెద్దలు ఆధ్వర్యంలో అమ్మవారి గుడిని తిరిగి పున ప్రతిష్టా కార్యక్రమం చెయ్యాలి అని దృఢ సంకల్పంతో గ్రామ పెద్దల సలహాలు, చూచనలతో గ్రామస్తు లు అందరి సహకారం తో గ్రీన్ ఫీల్డ్ హైవే పక్కన ఉన్న స్థలం లో నూతన గుడిని నిర్మంచి ఆ గుడిలో వేద మంత్రాల తో శ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ట పూజా మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ప్రతిష్టా కార్యక్రమం మూడు రోజుల పాటు ఆశేషా భక్తల మధ్య కొలహాలంగా జరిగింది. ఈ ప్రతిష్టా కార్యక్రమం లో చివరి రోజున మహా అన్నప్రసాద కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభా సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని గ్రామ దేవతకు పూజలు నిర్వహించడం జరిగింది. వారితో పాటుగా ఈ కార్యక్రమం లో కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నిరజా ప్రభాకర్ చౌదరి, నారాయణ పురం మాజీ ఎంపీటీసీ సభ్యులు అంకిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, మరియు ముగ్గు వెంకటాపురం మాజీ సర్పంచ్ లు పిట్టల విశ్వనాధం, రావి పాపారావు ల తో పాటుగా ముత్యాలమ్మ ఆలయ కమిటీ సభ్యులు పిట్టల బిక్షమయ్య, చింతకాయల పుల్లారావు, మెరుగు చెన్నారావు, చింతకాయల విరభద్ర రావు, మెరుగు వెంకటేశ్వర్లు, చిలకా మునిబాబు, చింతకాయల నరసింహారావుమెరుగు రాములు, బోగిన కృష్ణయ్య, మెరుగు విరభద్ర రావు, జంజు నాగేశ్వరరావు మొదలగునవారు తో పాటుగా కల్లూరు మండలం, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, భక్తులు ఈపాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వివాహము వేడుక



ఘట్కేసర్/పెద్ద అంబర్ పేట్ ( ప్రభాత సూర్యుడు): మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి కుమారుడు పలుగుల ప్రణయ్ రెడ్డి, రమ్య రెడ్డిల వివాహము పెద్ద అంబర్పేట్ లోని కన్వెన్షన్ హాలులో గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి మాజీ మంత్రి,



మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, మాజీ జెడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, ఎంపీపీలు ఏనుగు సుదర్శన్ రెడ్డి, బండారు శ్రీనివాస్ గౌడ్, నాయకులు మందుముల పరమేశ్వర్ రెడ్డి, మంద సంజీవరెడ్డి, ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ సాబీర్ అలీ మరియు పలువురు కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## సిద్దిపేట భరోసా సెంటర్ ను సందర్శించిన రాష్ట్ర భరోసా సెంటర్ ప్రాజెక్టు మేనేజర్ రేంజి జార్జి జోసెఫ్

ఫోక్సో లైంగిక వేధింపుల గురైన మహిళలకు బాలికలకు భరోసానిస్తున్న భరోసా సెంటర్లు



సిద్దిపేట అర్బన్ - ప్రభాత సూర్యుడు : సిద్దిపేట భరోసా సెంటర్ ను సందర్శించిన రాష్ట్ర భరోసా సెంటర్ ప్రాజెక్టు మేనేజర్ రేంజి జార్జి జోసెఫ్ ఈ సందర్భంగా భరోసా సెంటర్ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు సెంటర్లో ఉన్న ఈక్విప్మెంట్ పిల్లలు ఆడుకోవడానికి కేటాయించిన వస్తువులు ఉన్న ఫర్నిచర్ ను ఫర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని భరోసా సెంటర్ల కంటే సిద్దిపేట భరోసా సెంటర్ ఆహ్లాదకరంగా ఉందని సిబ్బందిని అభినందించారు. భరోసా సెంటర్ కు కావలసినంత ఫర్నిచర్ త్వరలో అందజేస్తామని తెలిపారు. త్వరలో సిబ్బందిని కూడా పెంచుతామని తెలిపారు. నమోదు అవుతున్న కేసుల గురించి తెలుసుకున్నారు. భరోసా సెంటర్ కు వచ్చే పిల్లలకు మహిళలతో వారి మనోభావాలు దెబ్బతీయకుండా మర్యాదగా మాట్లాడి వారు సమస్యలు పరిష్కరించాలని వారికి కావలసిన లీగల్ సపోర్ట్ అందజేయాలని సిబ్బందికి సూచించారు. ఫోక్సో కేసులలో శిక్షల శాతం పెంచాలని సిబ్బందికి సూచించారు. భరోసా సెంటర్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. భరోసా సెంటర్ అందిస్తున్న సేవలను తెలుసుకొని సిబ్బందిని అభినందించారు. ఒక్సో కేసులలో శిక్షల శాతం పెంచే విధంగా బాధితులను మోటివేట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, భరోసా సెంటర్ సిబ్బంది వినోద కోఆర్డినేటర్

# స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు

తెలంగాణ శాసనసభ ఎన్నికలు 2023 నవంబర్ 30న జరిగాయి, డిసెంబర్ 3న తీర్పు వచ్చింది. 2023 డిసెంబర్ 7న తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. 2024 జనవరి 31 నాటికి తెలంగాణ రాష్ట్రంలోని సర్పంచుల పదవీకాలం ముగిసింది.ఆ తర్వాత తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్లను నియమించింది. త్వరలో స్పెషల్ ఆఫీసర్ల పదవీకాలం కూడా ముగియనుంది. లోక్‌సభ, శాసనసభ సభ్యుల పదవీకాలం ముగిసిన ఆరు నెలలలోపు ఎన్నికలు జరుపుతారు. మరి స్థానిక సంస్థల పదవీకాలం ముగిసిన ఆరు నెలల లోపు ఎన్నికలు ఎందుకు జరుపుతలేరన్నది ప్రశ్న.

### పాత రిజర్వేషన్ ప్రకారం నిర్వహిస్తే..

కొత్త ప్రభుత్వం ఏర్పడి దాదాపు 9 నెలలు కావస్తున్నా కులగణన చేయలేదు. కులగణన చేస్తామని టీవీలలో చెప్తున్నారు, పేపర్లలో రాస్తున్నారు కానీ ఇంతవరకు ఏ నిర్ణయం తీసుకోలేదు. మరోవైపు కులగణన నిర్వహించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ కుల సంఘాలు కోరుతున్నాయి. ఇంకో వారం పది రోజుల్లో బీసీ కమిషన్ పదవీకాలం కూడా ముగుస్తుంది. ఇప్పుడున్న బీసీ కమిషన్ పదవీకాలం పొడిగించడం లేదా కొత్త కమిషన్‌ని ఏర్పాటు చేసి బీసీ గణన చేసి ఎన్నికలు నిర్వహించాలంటే దాదాపు ఇంకో మూడు నాలుగు నెలలు అవుతుంది. లేదంటే పాత రిజర్వేషన్ ప్రకారమే ఎన్నికలు నిర్వహిస్తే నెల రోజుల్లో అన్నీ అయిపోతాయి. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర నిధులు రాక గ్రామాలలో అభివృద్ధి కుంటుపడింది. భారత రాజ్యాంగం ప్రకారం పంచాయతీ రాజ్ సంస్థల ఐదేళ్ల పదవీకాలం ముగిసే లోపే తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం పదవీకాలం ముగియడానికి మూడు నెలల ముందే ఎన్నికలు




నిర్వహించాలి. గ్రాంట్ల రిలీజ్ చిక్కులతో ఈమధ్య కేంద్ర పంచాయతీరాజ్ శాఖ త్వరగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించండి, వీలైనంత త్వరగా ముగించండి అని రాష్ట్రానికి ఒక లేఖ రాసింది. కానీ రాష్ట్ర ప్రభుత్వ యంత్రాగం ఇంకా స్పందించడం లేదు. ప్రభుత్వ యంత్రాంగం ఇకనైనా స్థానిక సంస్థల ఎన్నికలు త్వరగా నిర్వహించాలి.

# రేవంత్ పాలనపై.. ప్రతిపక్షాల పరివేదన!

అసెంబ్లీ ఎన్నికల వేడి పతాక స్థాయిలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి అంటే పొడగిట్టని ప్రత్యర్థులు పలు రకాల దుష్ప్రచారాలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హైదరాబాద్ ఖాళీ అవుతుందని అబద్ధాలు చెప్పారు. సోషల్ మీడియా, మీడియా పత్రికా ప్రకటనలు ఇలా అన్ని వేదికల్లో చాలా నెగటివ్ ప్రచారం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే తాము కష్టపడి తీసుకొచ్చిన పరిశ్రమలు తరలిపోతాయన్నారు. కొత్తవి అసలు రానే రావంటూ బీఆర్ఎస్ నాయకులు మోత మోగించారు. అయినా, అబద్ధాలను దాటుకొని రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపొందింది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణం నుంచే పనిలో పడ్డారు. ఇచ్చిన హామీల అమలుకు శ్రీకారం చుట్టడంతో పాటు పెట్టుబడుల సాధనపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆ క్రమంలోనే తొలుత దావోస్, తాజాగా అమెరికా, దక్షిణ కొరియా వెళ్లారు. ఐటీ, పరిశ్రమల రంగంలో ఇప్పటికే తెలంగాణలో పనిచేస్తున్న కంపెనీల విస్తరణకు ఒప్పించడంతో పాటు పలు నూతన కంపెనీల పెట్టుబడులు పెట్టేలా యత్నించారు.

### ప్రచారానికే పరిమితమై..

కర్ణాటకలో పనిచేసే నా మిత్రుడైన ఆంగ్ల జర్నలిస్ట్ కొన్ని రోజుల క్రితం నాకు ఫోన్ చేసినప్పుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాలన తీరుతెన్నుల గురించి ప్రత్యేకంగా సంభాషించుకున్నాం. గత ప్రభుత్వంతో పోల్చితే చాలా మేరకు ఆశాజనకంగానే రేవంత్ రెడ్డి పాలన సాగుతోందని ఆయన చెప్పుకొచ్చారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పెట్టుబడుల విషయంలో పెద్ద ఎత్తున ప్రచారానికే పరిమితమైంది. వాటిని క్షేత్రస్థాయికి తీసుకురావడంలో దృష్టి కేంద్రీకరించలేదు. భారీ పెట్టుబడులు... వేల ఉద్యోగాలు అంటూ ప్రకటనలు గుప్పించేది. కానీ అవి వాస్తవ రూపం దాల్చినట్లు కనిపించలేదు. పైగా ఆ కంపెనీలకు అవసరమైన మానవ వనరులకు ఉండాల్సిన నైపుణ్యాల విషయంలోనూ ఎటువంటి శ్రద్ధా పెట్టలేదు. అందుకు భిన్నంగా సీఎం రేవంత్ ఆయా కంపెనీలకు కావాల్సిన నిపుణులను అందించేందుకు వీలుగా స్కిల్ యూనివర్సిటీని రంగారెడ్డి జిల్లాలోని బ్యాగరికంచెలో ప్రారంభించారు. ఏ అంశంపైనైనా ఒక స్పష్టత ఉన్నప్పుడు ఇటువంటి నిర్మాణాత్మకమైన చర్యలుంటాయి.

### హైదరాబాద్ అభివృద్ధికి కారణం..

రాష్ట్రావతరణ జరిగిన 2014లో తెలంగాణ నుంచి ఐటీ ఉత్పత్తులు, సేవల ఎగుమతులు యాభై వేల కోట్లు ఉంటే అవి ప్రస్తుతం రెట్టింపు కన్నా ఎక్కువై ఈ ఏడాది లక్షా నలభై ఐదు వేల కోట్లకు చేరుకున్నాయంటే దానికి ప్రధాన కారణం ఒక వ్యక్తి కానే కాదు. హైదరాబాద్‌లో ఉన్న అనువైన వాతావరణం అని సీఎం రేవంత్ ఇటీవల క్రెడాయ్ ప్రోగ్రాంలో చెప్పడం చూస్తే.. నిజమే అనిపించింది. ప్రభుత్వాలు మారినా హైదరాబాద్ ఎందుకు అభివృద్ధి అవుతోందంటే... ఈ ప్రాంతంలో అన్ని రకాల వసతులు ఉండటం, వ్యాపార శక్తులకు అవసరమైన భూమి, కరెంటు, నీరు కావల్సినంత అందుబాటులో ఉండటమే ప్రధాన కారణమని సీఎం చెప్పుకొచ్చారు.




అందుకే ప్రపంచంలోనే టాప్ పొజిషన్‌లో ఉండే టెక్ కంపెనీలు, అనేక ఫార్మా, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్ కంపెనీలు ఇవ్వాళ తెలంగాణలో భారీ పెట్టుబడులు పెట్టడానికి కారణం ఇదే అని స్పష్టంగా చెప్పవచ్చు. అలాగే రైతుల విషయంలోనూ అంతే.. రేవంత్? పాలన ప్రారంభించగానే, రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకునేందుకు రుణమాఫీని అమలు చేశారు. ఇప్పటికే సుమారు రూ.18 వేల కోట్ల మాఫీతో 22 లక్షల రైతు కుటుంబాలు అప్పుల ఊబి నుంచి బయటపడ్డాయి. సాంకేతిక కారణాలతో పలువురి రైతుల రుణాలు మాఫీ కాలేదు. కానీ వాటిపైనా దృష్టి పెడతామని చెప్పడం స్వాగతించాల్సిన విషయమే.

### నాయకత్వపు గీటురాయి పాలనా సామర్థ్యమే!

ఇకపోతే, సీఎం రేవంత్ రెడ్డి ఆంగ్ల భాషా పరిజ్ఞానం చుట్టూ సోషల్ మీడియాలో ప్రతిపక్ష నేతలు చేస్తున్న దుష్ప్రచారం చాలా జుగుప్సాకరంగా ఉన్నది. ఆయన ఇంగ్లిష్, హిందీ భాషానైపుణ్యాలు ఏ స్థాయిలో ఉన్నాయనేది అసలు అవసరమైన చర్చేనా? అంతర్జాతీయ వేదికలపై ఆయన సరైన ఇంగ్లిష్ మాట్లాడలేకపోవడం వల్ల తెలంగాణను ప్రపంచం ఎలా చూస్తుందనే విషయాలపై సోషల్ మీడియాలో చర్చ మొదలుపెట్టారు. అదే సమయంలో, తెలంగాణలో ప్రభుత్వం నడపడానికి ముఖ్యమంత్రికి కావాల్సింది ఇంగ్లిష్ భాషా? లేదంటే పరిపాలనా దక్షత, ఇతర సామర్థ్యాలా? అన్నది గుర్తించకపోవడం వారి మనో వైకల్యతను సూచిస్తోంది. ఏ దేశపు పెట్టుబడిదారైనా చూసేది నాయకుడి ఇంగ్లిష్ లాంగ్వేజ్ కాదని... తమ పెట్టుబడులకు సీఎం పరిపాలనపరంగా ఏ విధమైన సపోర్టు ఇస్తున్నారన్న విషయాన్నే అని గుర్తుంచుకోవాలి. ఆయా దేశాలు, రాష్ట్రాల్లో రాజకీయ వాతావరణం ఎలా ఉంది? పారిశ్రామికవేత్తలు అక్కడ తమ పరిశ్రమ లేదా వ్యాపారానికి అనుకూల పరిస్థితులు ఉన్నాయా లేదా అన్నది చూస్తారు. అంతేకానీ, నాయకుల భాషా పరిజ్ఞానాన్ని చూడరన్నది తెలుసుకోవాలి.

### ఆంగ్లం మాట్లాడితే పెట్టుబడులు వచ్చేస్తాయా

ఇంగ్లిష్ భాషా నైపుణ్యమే ప్రాతిపదిక అయితే ప్రపంచంలోని ఇన్వెస్టర్లంతా అమెరికాకో, బ్రిటన్‌కో లేదంటే ఇంగ్లిష్ మాట్లాడే నాయకులున్న ఇతర దేశాలకో క్యూ కట్టాలి కదా. ఒడిశాలో నిరాటంకంగా 22 ఏళ్ల పాటు నవీన్ పట్నాయక్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయనకు ఒడియా సరిగా రాదు... ఆయన విద్యాభ్యాసమంతా ఇంగ్లిష్ మీడియంలోనే సాగింది. ఆయన ఫ్రెంచ్ అద్భుతంగా మాట్లాడతారు. కానీ నవీన్ పట్నాయక్ ఇంగ్లిష్, ఫ్రెంచ్ భాషల నైపుణ్యం ఒడిషాకు పెట్టుబడులు తీసుకురాలేదనే విషయం ఆయన వ్యతిరేకులతో పాటు ఆ ప్రభావంలో పడే వారు గుర్తించాలి. గుజరాత్‌కు ముఖ్యమంత్రి అయ్యే నాటికి నరేంద్ర మోడీకి ఇంగ్లిష్ అసలు ఏమాత్రం రానేరాదన్న విషయం తెలుసుకోవాలి. చివరగా ఇవన్నీ పక్కనబెడితే... సీఎంగా కేసీఆర్ ఉన్నప్పుడు చేయని పని రేవంత్ వచ్చాక జరిగిన ప్రధాన మార్పు ఏమిటంటే ప్రజాస్వామికంగా ఉండటం. కేసీఆర్ హయాంలో ప్రజాస్వామ్యమా నువ్వెక్కడా? అన్న పరిస్థితి నుండి.. ప్రస్తుతం ప్రజాస్వామిక పాలన చూస్తున్నాం. అందుకే, మనలో వేదన ఏమాత్రం అక్కర్లేదు. రేవంత్ పాలన పరుగు చూశాక... పరివేదన పడాల్సింది ప్రతిపక్షాలే!

# సుప్రీమ్ 'అభయ'మ్!




హేయమైన కోల్‌కతా హత్యాచార ఘటనపై సర్వోన్నత న్యాయస్థానం స్వచ్ఛందంగా జోక్యం చేసుకోవడం వ్యవస్థలపై సడలుతున్న నమ్మకాన్ని కాస్త నిలబెట్టింది. విధినిర్వహణలోని వైద్యశిక్షణార్థి జీవితాన్ని చిదిమేసిన ఆగస్ట్ 9 నాటి ఉదంతంతో వైద్యసేవకుల భద్రత, ఇతర అంశాలకు సంబంధించి సిఫార్సులు చేసేందుకు నేషనల్ టాస్క్‌ఫోర్స్ (ఎన్‌టీఎఫ్)ను సుప్రీమ్ కోర్టు మంగళవారం ఏర్పాటు చేసింది. సంతృప్తి చెందక జాతీయస్థాయిలో జూనియర్ డాక్టర్లు నిరసనలు కొనసాగిస్తున్నా అసలంటూ రోగాన్ని గుర్తించి, మందు కనుగొనే ప్రయత్నమైనా జరుగుతున్నందుకు సంతోషించాలి. ప్రముఖ డాక్టర్ల సారథ్యంలోని ఈ టాస్క్‌ఫోర్స్ మహిళలు సురక్షితంగా పని చేసేందుకు చేపట్టాల్సిన సమూల సంస్కరణలపై సిఫార్సులు చేయనుంది. కోర్ట్ ఆదేశించినట్టు మూడు వారాల్లో మధ్యంతర నివేదిక, రెండు నెలల్లో తుది నివేదిక సమర్పించాల్సి ఉంది. దేశంలో నూటికి 80 ప్రజారోగ్య వసతుల్లో నిర్ణీత ప్రమాణాలైనా లేవని జాతీయ హెల్త్ మిషనే చెబుతోంది. ఈ పరిస్థితుల్లో పనిప్రదేశంలో సురక్షిత వాతావరణ కల్పనకు ఒక విధాన ఏర్పాటుకు జాతీయ వైద్యసంఘం గత వారమే వైద్యకళాశాలలకూ, ఆస్పత్రులకూ నోటీసిచ్చింది. వైద్యులకు విశ్రాంతి గదులు, నిఘాకు సీసీ టీవీలు కరవైన మన ఆరోగ్య వ్యవస్థకు ఇప్పుడు టాస్క్‌ఫోర్స్ సిఫా ర్సుల చికిత్స చేయాల్సి ఉంది. ఇదిలా ఉండగానే ఆడవాళ్ళు నైట్‌డ్యూటీలలో లేకుండా చూడాలని బెంగాల్ సర్కార్, ఒకవేళ డ్యూటీలో ఆడవాళ్ళుంటే వారికి తోడుండేలా చూడాలని కేంద్ర సర్కార్ సూచనలివ్వడం విడ్డూరం. శ్రామిక శక్తిలో మహిళా భాగస్వామ్యం తక్కువున్న దేశంలో దాన్ని మరింత తగ్గించే ఇలాంటి ఆదేశాలు తిరోగమన ృఆలోచనా ధోరణికి అద్దం పడుతున్నాయి. కోల్‌కతా 'అభయ' ఘటన, చర్యల్లో ప్రభుత్వ యంత్రాంగం చేతగానితనంపై దేశమంతటా ప్రజాగ్రహం పెల్లుబుకుతుంటే... పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ యంత్రాంగం దృష్టి అంతా విమర్శకుల నోళ్ళు మూయించడంపై ఉండడం విషాదం. నిరసనకారులపై 'రాజ్యాధికారం' ప్రయోగించే కన్నా దేశవ్యాప్తంగా లోలోపలి భావోద్వేగాలు బయటపడుతున్న వేళ వారితో మరింత సున్నితంగా వ్యవహరించాలని సాక్షాత్తూ సుప్రీమ్ కోర్ట్ హితవు చెప్పాల్సి వచ్చింది. అదే సమయంలో - ఘటన జరిగిన ఆర్జీ కార్ ఆస్పత్రికి అప్పట్లో ప్రిన్సిపాల్‌గా వ్యవహరించిన వ్యక్తిపై తీవ్రమైన ఆరోపణలున్నా ప్రభుత్వ పెద్దలు ఆయనను కాపాడాలని చూడడం నీచం. సదరు వ్యక్తి మానవ అక్రమ రవాణాకూ, బలవంతపు వసూళ్ళకూ పాల్పడినట్టు ఆయన మాజీ సహచరులే ఆరోపిస్తున్నారు. ఇక, ఆస్పత్రిలో సాగిన అవినీతి, అక్రమాలపై కథనాలైతే కొల్లలు. అటు సీబీఐ దర్యాప్తు, ఇటు సుప్రీమ్ సొంత చొరవతో కేసులో ఇంకెన్ని లోతైన అంశాలు బయటపెడతాయో తెలీదు. ఇక, తాజాగా ఆసుపత్రికి భద్రతగా సీఐఎస్ఎఫ్ దళాల పహారా పెట్టాల్సి రావడం పోగొట్టుకున్న నమ్మకానికి పరాకాష్ఠ. అసలు మన దేశంలో ప్రతి వంద మంది డాక్టర్లలో 75 మంది సాధారణంగా రోగులు, వారి బంధువుల నుంచి ఏదో ఒక విధమైన హింస, దాడులను ఎదుర్కొన్నవారే. అమెరికాలో ఆ సంఖ్య 47 శాతమే. ఇలాంటి అనేక కారణాల రీత్యానే రెండేళ్ళ క్రితం 2022లో ప్రవేశపెట్టిన 'ఆరోగ్య వృత్తి నిపుణులు, సంస్థలపై హింసా నిరోధక బిల్లు'ను తక్షణం ఆమోదించి, అమలు చేయాలన్న డిమాండ్ పెరుగుతోంది. నిజానికి, 2007 నుంచి మన దేశంలో మెడికల్ ప్రొటెక్షన్ యాక్ట్ (ఎంపీఏ) ఉంది. 23 రాష్ట్రాలు దాన్ని తమదైన రూపంలో అమలు చేస్తున్నాయి. ఆరోగ్య సేవకుల భద్రత నిమిత్తం అలా ఇప్పటికే చట్టాలున్నా ఎంత సమర్థంగా పనిచేస్తున్నాయన్నది వేరే కథ. పైగా, ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రకం శిక్ష. అంతటా ఒకే విధమైన నమూనా చట్టం అమలయ్యేలా చూడాల్సి ఉంది. అయితే, కేవలం చట్టాలతో పరిస్థితి చక్కబడుతుందనీ, దాడుల నుంచి వైద్యులను కాపాడగల మనీ అనుకోవడం కూడా పొరపాటే. ప్రజారోగ్య సేవకుల భద్రత అనేది దీర్ఘకాలిక ప్రణాళికతో సాగాల్సిన ప్రభుత్వ విధానం. ముమ్మందుగా ఉన్నతమైన వైద్యవృత్తికీ, వైద్యులకూ సమాజంలో గౌరవం ఇనుమడించే వాతావరణం పెంపొందించాలి. రోగులకు ప్రాణదాతలై రాత్రీ పగలూ లేకుండా శ్రమించే వైద్యులకు జీతభత్యాలే కాదు... మెరుగైన పని పరిస్థితులు కల్పించడం కనీస బాధ్యత. ఆరోగ్య రంగానికి నిధుల పెంపుతో పాటు 'అభయ' లాంటివారు 36 గంటలు ఆపకుండా పని చేయాల్సిన అవస్థ తప్పించేలా తగినంతమంది వైద్య సిబ్బందిని తీసుకోవాలి. ప్రభుత్వాలు, వైద్య సంస్థలు సమష్టిగా దీని మీద దృష్టి పెట్టాలి. సుప్రీమ్ చెప్పినట్టు ఆస్పత్రుల్లో లైంగిక వేధింపుల నిరో ధక చట్టం (పోష్) వర్తిస్తుందని గుర్తించాలి. ఇవాళ్టికీ జూనియర్ డాక్టర్లు అమానవీయ పరిస్థితుల్లో పనిచేయాల్సి వస్తున్న తీరును గుర్తించి, ముందు అక్కడ నుంచే మార్పు మొదలుపెట్టాలి. కోల్‌కతా ఘటనపై ఆందోళన ఆగక ముందే, మహారాష్ట్రలోని బద్లాపూర్‌లో బడిలో చదువుకుంటున్న ఇద్దరు కిండర్‌గార్టెన్ చిన్నారుల్ని కాపలాదారు రూపంలోని ఓ మానవ మృగం కాటేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. కుళ్ళిన వ్యవస్థలోని విలువల పతనాన్ని మరోమారు నగ్నంగా నిలబె ట్టింది. ఈ వరుస ఘటనలు ఆందోళనతో పాటు సత్వర కార్యాచరణ అవసరాన్ని పెంచుతున్నాయి. 'బాగా చదువుకోవాలి. బంగారు పతకం సాధించాలి. పెద్ద ఆసుపత్రుల్లో పనిచేయాలి. అమ్మా నాన్నల్ని బాగా చూసుకోవాలి' అంటూ డైరీలో ఆఖరిరోజున సైతం రాసుకున్న ఓ మధ్యతరగతి అమ్మాయి కలల్ని చిదిమేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాల్సిందే. ఈ ఘటనలకు మూలకారణమవుతున్న వ్యవస్థాగత లోపాల్ని సరిదిద్దాల్సిందే! సుప్రీమ్ తీసుకున్న చొరవ, పాలకుల చర్యలు అందుకు దోహదపడితేనే అభం శుభం తెలియని 'అభయ'లెందరికో ఆత్మశాంతి.

## జమ్ముకశ్మీర్ ఎన్నికల్లో బీజేపీకి బిగ్ షాక్

# ఇండియా కూటమి కీలక అడుగు..!



న్యూఢిల్లీ: కీలకమైన జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి షాకిచ్చేందుకు ఇండియా కూటమి సిద్ధమవుతోంది. ఇప్పటికే ఇండియా కూటమిలో భాగస్వాములుగా ఉన్న కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలు ఈ ఎన్నికల్లో కలిసి పోటీ చేసే దిశగా అడుగులు వేస్తున్నాయి. అన్నీ అనుకున్నట్లు జరిగితే అతి త్వరలో వీరిద్దరి మధ్య పొత్తు ప్రకటన రావొచ్చని తెలుస్తోంది. అలా కుదరకపోతే ఎన్నికల్లో విడిగా పోటీ చేసి ఆ తర్వాత కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఇరు పార్టీలు భావిస్తున్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ మధ్య సీట్ల చర్చలు జరుగుతున్నాయి. సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ 1న మూడు దశల్లో ఇక్కడ జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా పొత్తు కుదుర్చుకుని సత్తా చాటాలని ఇరు పార్టీలు పట్టుదలగా ఉన్నాయి. జమ్మూ కాశ్మీర్ కు స్వయంప్రతిపత్తి తొలగిస్తూ ఆర్టికల్ 360ని రద్దు చేసిన బీజేపీకి గట్టి గుణపాఠం చెప్పాలని భావిస్తున్న ఇరు పార్టీలు త్వరలో పొత్తుపై ఓ ప్రకటన చేయబోతున్నాయి.ప్రస్తుతం ఇరు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు చర్చలు జరుగుతున్నాయి. నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ నాయకులు శ్రీనగర్‌లో నిన్న అర్ధరాత్రి సమావేశమై పొత్తుపై చర్చించారు. ఇందులో కాశ్మీర్ లోయలో 12 స్థానాల్లో పోటీ చేస్తామని కాంగ్రెస్ తెలిపింది. అదే సమయంలో జమ్మూ డివిజన్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ కు 12 సీట్లను ఆఫర్ చేస్తోంది. అయితే సీట్ల పంపకంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని సమాచారం. త్వరలో మరో దఫా చర్చలు ఉంటాయని, ఆ తర్వాత రెండు రోజుల్లో ప్రకటన ఉంటుందని తెలుస్తోంది. ఈ పొత్తు ఖరారైతే జమ్మూ కాశ్మీర్ ఎన్నికల రూపురేఖలే మారిపోతాయనే అంచనాలున్నాయి.

## ఆ సమయంలో దాతలకు కేటాయించే గదుల రద్దు




**అమరావతి,:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల నేపథ్యంలో అక్టోబరు 4 నుండి 12వ తేదీ వరకు భక్తుల సౌకర్యార్థం టీటీడీలోని వివిధ ట్రస్టులకు, పథకాలకు విరాళాలు అందించిన దాతలకు కేటాయించే గదులను టీటీడీ రద్దు చేసింది. అక్టోబరు 4న ధ్వజారోహణం, అక్టోబర్ 12న చక్రస్నానం జరిగే రోజుల్లో మినహా మిగతా రోజులలో దాతలను దర్శనానికి అనుమతిస్తారు. కావున దాతలు ఈ విషయాన్ని గమనించి టీటీడీకి సహకరించాలని కోరుతున్నారు. ఆగస్టు 27వ తేదీన శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం నిర్వహించనున్నారు. శ్రీవారి ఆలయంలోని బంగారు వాకిలి ముఖ మండపంలో రాత్రి 8 నుండి 10 గంటల వరకు గోకులాష్టమి ఆస్థానం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా బంగారు సర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణస్వామివారిని వేంచేపు చేసి నివేదనలు సమర్పిస్తారు. శ్రీ ఉగ్రశ్రీనివాసమూర్తికి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు, శ్రీకృష్ణస్వామివారికి ఏకాంత తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం ద్వాదశారాధనం చేపడతారు. ఆగస్టు 28న తిరుమలలో ఉట్లోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటలకు ఈ ఉత్సవాన్ని తిలకించడానికి శ్రీ మలయప్పస్వామివారు బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామివారు మరో తిరుచ్చిపై తిరుమాడ వీధులలో విహరిస్తారు. యువకులు ఎంతో ఉత్సాహంతో ఉట్లను కొడుతూ స్వామివార్లకు ఆనందాన్ని చేకూర్చుతారు. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 28న శ్రీవారి ఆలయంలో నిర్వహించే ఆర్జిసేవలైన ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

## ఇజ్రాయెల్ దాడిలో ముగ్గురు పాలస్తీనియన్లు మృతి



గాజా : పాలస్తీనియన్లే లక్ష్యంగా ఇజ్రాయెల్ సైన్యం గత కొన్నినెలలుగా దాడి చేస్తోంది. ఇప్పటికే చిన్నారులు, మహిళలతో సహా వేలాది మంది మృతి చెందారు. తాజాగా ఇజ్రాయెల్ సైన్యం చేసిన దాడిలో మరో ముగ్గురు పాలస్తీనియన్లు మృతి చెందారని పాలస్తీనా ఆరోగ్యమంత్రిత్వశాఖ తెలిపింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. వెస్ట్ బ్యాంక్‌లోని తుల్కరేమ్ శరణార్థి శిబిరంలోని ఇంటిపై ఇజ్రాయెల్ సైన్యం వైమానిక దాడికి పాల్పడింది. గురువారం జరిగిన ఈ దాడిలో ఇంట్లో ఉన్న ముగ్గురు పాలస్తీనియన్లు మృతి చెందారు. ఇజ్రాయెల్ సైన్యం నివాసాలను, శిబిరాలను లక్ష్యంగా చేసుకుని దాడి చేస్తోంది. మౌలిక సదుపాయలను నాశనం చేయడానికి బుల్డోజర్లను పంపింది. శరణార్థి శిబిరంపై ఇజ్రాయెల్ సైన్యం జరిపిన దాడికి సంబంధించిన వీడియోను ఖుద్స్ న్యూస్ నెట్‌వర్క్ పోస్టు చేసింది. కాగా, తుల్కరేమ్‌లో జరిగిన ఈ వైమానిక దాడిలో కొంతమంది తీవ్రవాదులు చనిపోయారని, హమాస్ పాతిపెట్టిన పేలుడు పదార్థాల కోసం శోధన జరుగుతుందని ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. ఇజ్రాయెల్ దళాలు వెస్ట్ బ్యాంక్ నగరాలు, పట్టణాలలో దాడులు నిర్వహించాయని పాలస్తీనా వాఫా వార్త సంస్థ నివేదించింది. డీర్ బల్లూర్, టుబాస్ నగరాల్లోని ఇద్దరు యువకులను అరెస్టు చేసింది. బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు ఇద్దరు మహిళలు, ఒక చిన్నారితో సహా మొత్తం 25 మంది పాలస్తీనియన్లను వెస్ట్ బ్యాంక్‌లో ఇజ్రాయెల్ దళాలు అరెస్టు చేసినట్లు వఫా తెలిపింది.

## ఘనంగా అక్షరాభ్యాస మహోత్సవం



హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు: 'ప్రభాత సూర్యుడు' దినపత్రిక చీఫ్ ఎడిటర్ కస్బా శంకర్ రావు, ఉమా దేవిల మనుమడు, కంచర్ల కీర్తన, వంశీల కుమారుడు చిరంజీవి చరిత్ సింహ అక్షరాభ్యాస మహోత్సవ కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు గురువారం సనత్ నగర్ లోని సరస్వతి మాత ఆలయంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసినటువంటి పలువురు చిన్నారులకు పలక, బలపాలను చిన్నారి చరిత్ సింహ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమానికి మేనమామలు, అత్తలు కస్బా కిరణ్ కుమార్ మౌనిక, కస్బా కళ్యాణ్ కుమార్ రమ్య దంపతులు మరియు పలువురు కుటుంబ పెద్దలు, బంధువులు ముఖ్య అతిథులుగా హాజరై చిరంజీవి చరిత్ సింహాలు ఆశీర్వదించారు.

# నైపుణ్యాల వృద్ధి-నయా నగరం



విద్యతోపాటు నైపుణ్యాల శిక్షణ, అభివృద్ధి అంశాన్ని అనేక దేశాలు గుర్తించి ఆ దిశగా చురుగ్గా అడుగులు వేస్తున్నాయి. ఉపాధి వలసలను ఇతోధికంగా ప్రోత్సహిస్తోన్న భారత్ కూడా కొన్ని చర్యలకు శ్రీకారం చుట్టింది. అయితే పురోగతి కొరవడింది. తెలుగు రాష్ట్రాలూ నైపుణ్యాల మెరుగుదలకు విశేష ప్రాధాన్యమిస్తున్నాయి. స్కిల్స్ యూనివర్సిటీ కొరకు ఒక ప్రత్యేక నగరాన్నే నెలకొల్పనున్నట్లుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. సంతోషం, అభినందనీయం. మరి క్షేత్రస్థాయి పరిస్థితులు, అవకాశాల గురించి ఏమైనా అధ్యయనం జరిగిందా అనేది ఇప్పుడు అసలు ప్రశ్న. అన్ని రకాల సాంకేతిక ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా ఉన్న గల్ఫ్ దేశాలకు వృత్తి విద్య పట్టభద్రులు ఉపాధి కొరకు ప్రతి రోజు వందల సంఖ్యలో వస్తుంటారు. ఒక కఠోర వాస్తవమేమిటంటే ఇంజనీరింగ్ పట్టభద్రులు పలువురు తమ విద్యతో సంబంధం లేని ఇతర ఉద్యోగాలు చేసుకుంటున్నారు!. సాఫ్ట్‌వేర్‌ను మినహాయిస్తే మిగిలిన రంగాలలో మన యువత నైపుణ్యాలు అంతంత మాత్రమే. తెలుగు రాష్ట్రాలలో ఉబేర్, రాపిడో ఇత్యాది అద్దె రవాణా బైకులను నడిపే వారిలో అనేకులు ఇంజనీరింగ్ పట్టభద్రులే సుమా! దుబాయిలోని జబల్ అలీ మందిరం వెలుపల ఎండలో చిన్న చితక గిఫ్టు సామాన్లు లేదా సెంటు బాటిళ్ళ విక్రేతలలో కూడ కొందరు వారే ఉండడం ఒక లజ్జాకర పరిస్థితికి అద్దంపట్టడం లేదూ? ఇంజనీరింగ్ పట్టభద్రులు ఎంతో మంది చాలిచాలనీ వేతనాలతో నెట్టుకొస్తున్నారు. కారణమేమిటి? వారిలో వృత్తి నైపుణ్యాలు, భాషా కౌశలాలు కొరవడడమేనని చెప్పక తప్పదు. అరబ్ దేశాలలో ఫిలిప్పీన్స్, అమెరికాలో మెక్సికో జాతీయులకు ఉన్న సాంకేతిక నైపుణ్య పాటవాలు మన భారతీయుల వద్ద లేకపోవడం స్పష్టంగా కనపడుతుంది. తమ నైపుణ్యత ఆధారంగా అధిక వేతనంపై ఒక ఫిలిప్పీన్స్ జాతీయుడు తరచు ఉద్యోగం మారినట్లుగా ఒక భారతీయుడు మారడంలేదు, మారలేడు. సాఫ్ట్‌వేర్‌లో పూర్తిగాను, వైద్య రంగంలో పాక్షికంగాను ఉన్నత స్థానాలలో భారతీయులు రాణిస్తున్నారు, సందేహం లేదు. అయితే క్రింది, మధ్య శ్రేణులలో మాత్రం ఇతర దేశస్థులు, ప్రత్యేకించి ఫిలిప్పీన్స్ వారితో పోటీపడలేకపోతున్నారు. ఈ వాస్తవాన్ని భారత్ అధికార వర్గాలు కూడా గుర్తించాయి. పరిశ్రమలు, భారీ నిర్మాణాలు జరుగుతున్న ప్రదేశాలలో నిపుణులను గుర్తించే నీలం రంగు హెల్మెట్‌లకు బదులుగా కార్మిక శ్రేణికి చిహ్నమైన పసుపు పచ్చ హెల్మెట్లు ఎక్కువగా ఉండడం మన స్థాయికి తగినట్లుగా లేదు. ఇంజనీర్లు లేదా మేనేజ్‌మెంట్ ప్రతినిధులుగా పని చేస్తున్న అత్యధికులకు ఆంగ్ల భాషలో ఒక నివేదిక రూపొందించడానికి నానా ప్రయాసలు పడవల్సిన పరిస్థితి! సముద్రాల ఆవలి సీమలకు జరుగుతున్న వలసలను పక్కన పెడితే, దేశీయంగా కూడ అభివృద్ధికి అనుగుణంగా వృత్తి నిపుణులు లేకపోవడం ఎంతైనా శోచనీయం. అది అభివృద్ధికి విఘాతమవుతోంది. మహా నగరాలలో సైతం విభిన్న రంగాలలో అంతర్జాతీయ ప్రమాణాలకు తగినట్లుగా అందుబాటులో వృత్తి నిపుణులు లేరు. తెలుగునాట ఉన్నత స్థాయి నైపుణ్యత ఉన్నవారందరూ విదేశీబాట పడుతుండగా మధ్యతరగతి వృత్తులలో సైతం ఉత్తరాది రాష్ట్రాల యువత ముందుకు వస్తోంది. చివరకు కళాత్మక పనికి పెట్టింది పేరయిన ఒంగోలు తాపీ మేస్త్రీల స్థానంలో మధ్యప్రదేశ్ తాపీ మేస్త్రీలకు ఆదరణ లభిస్తోంది. అలాగే పొలాలలో వరి నాట్లు వేయడానికి బెంగాలీ కార్మికులు తెలుగునాటకు వస్తున్నారు. ఒక్క పట్టణంలో కూడ నైపుణ్యత కల్గిన ఒక ఎ.సి. టెక్నీషియన్ గానీ, మొబైల్ టెక్నీషియన్ గానీ లేకపోవడం గమనార్హం. సరైన అధ్యాపక వ్యవస్థ లేని విద్యా సంస్థలు ఏటా వేలాది సంఖ్యలో అరకొర చదువుతో యువతను వీధులలోకి వదులుతున్నాయి. అనుభవపూర్వకంగా నేర్చుకునే అవకాశాలు వారికి ఏ మాత్రం లేవు. అప్రెంటిస్‌షిప్ విధానం అంతరించిపోయింది. సాంకేతిక విద్యా రంగంలో ఏళ్ళ తరబడి భారీ సంఖ్యలో ప్రొఫెసర్లు, లెక్చరర్ల ఖాళీలు ఉన్నాయి. ఒకప్పుడు జాతి నిర్మాణంలో ఐటిఐలు, పాలీటెక్నిక్‌లు ముఖ్య భూమిక వహించాయి. వీటిలో చదివి చక్కెర కార్మగారాలలో పని చేసిన అనేక మంది ప్రపంచ అగ్రగామి పెట్రో రసాయనాల సంస్థలలో విజయవంతంగా పనిచేస్తున్నారు. మరి వారిని తీర్చిదిద్దిన ఆ పాలీటెక్నిక్‌లు ఇప్పుడు పూర్తిగా నిర్వీర్యమయ్యాయి. ఈ పరిస్థితులలో యువతలో తార్కిక శక్తిని, వృత్తిలో సృజనాత్మక దృక్పథాన్ని పెంపొందించడం ముఖ్యమని నరేంద్ర మోదీ ప్రభుత్వం గుర్తించింది. వికసిత్ భారత్‌లో నైపుణ్య సమృద్ధ యువత కీలకమని గత ఐదేళ్లుగా చెబుతున్నది. అయితే అందుకు తగినట్లుగా కార్యాచరణ ఉన్నదా? లేదు. జాతీయ అప్రెంటిస్‌షిప్ శిక్షణ పథకం (నాట్స్)ను పునర్వ్యవస్థీకరించి ఇంజనీరింగ్, డిప్లొమా హోల్డర్లకు మెరుగైన నైపుణ్యతను సంతరింపచేసేందుకు పెద్దపీట వేస్తున్నామని చెప్పి, నైపుణ్యాభివృద్ధిలో పైలట్ ప్రాజెక్టు క్రింద యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన నౌకాశ్రయాల దిగ్గజ సంస్థ దుబాయి పోర్ట్ వరల్డ్ భాగస్వామ్యంతో వారణాసిలో నౌకాయాన, సరుకు రవాణాకు




సంబంధించిన శిక్షణా సంస్థను ఏర్పాటు చేసింది. సముద్ర తీరంలోని విశాఖ, కాకినాడ, చెన్నై, కొచ్చిన్‌లలో కాకుండా పూర్తిగా భూపరివేష్టిత వారణాసిలో అటువంటి సంస్థను ఏర్పాటు చేయడంలో ఔచిత్యమున్నదా? తెలుగు రాష్ట్రాలు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ భాగస్వామ్యంతో పురోగమించడానికి ప్రయత్నించాలి. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో ప్రత్యేకంగా స్కిల్స్ యూనివర్సిటీ కొరకు ఏకంగా ఒక నగరాన్ని నిర్మిస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రకటించడం ఎంతో ఆనందం కలిగించింది. అదే సమయంలో అయోమయానికీ గురి చేసింది. యువత దశ, దిశ మార్చే ఈ బృహత్తర కార్యక్రమం స్వాగతించదగ్గదే కానీ దాని కొరకు సరైన అధ్యయనం జరిగిందా అనేది ఇప్పుడు మనముందున్న అసలు ప్రశ్న.

# ఆకలి కేకలు తప్పవా

న్యూఢిల్లీ : దేశంలో ఆహార ధరలపై సరైన కోణంలో విశ్లేషణ జరగడం లేదు. ముఖ్యంగా ఆహార భద్రత కోణం నుంచి ఈ సమస్యను పరిశీలించాలని పలువురు నిపుణులు సూచించారు. ఆహారం సరిగా లభించక పోవడం వల్లనే కరువు కాటకాలు సంభవించడం లేదని, సామాజిక, ఆర్థిక అంశాలు కూడా దానికి దోహద పడుతున్నాయని చాలా ఏండ్ల క్రితమే ఆర్థికవేత్త అమర్త్యసేన్ తెలిపారు. ఈ సిద్ధాంతం నేటికీ చెల్లుబాటు అవుతుంది. రాబోయే కాలంలో పౌష్టికాహార లోపం కుటుంబాల ఆర్థిక వనరులపై ప్రభావం చూపబోతోంది. వాతావరణంలో వస్తున్న మార్పుల కారణంగా భవిష్యత్లో ఆహార భద్రతకు అనేక సవాళ్లు ఎదురవుతాయని నిపుణులు హెచ్చరించారు. నేడు దేశంలో పోషకాహార లోపం తలెత్తడానికి హరిత విప్లవ వైరుధ్యాలలో ఒకటి పాక్షికంగా కారణం అవుతోంది. హరిత విప్లవం కారణంగా బియ్యం, గోధుమలు, పప్పు ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా 1950–2007 మధ్యకాలంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి ఏటా 2.5 శాతం చొప్పున పెరగ్గా అదే సమయంలో జనాభా 2.1 శాతం చొప్పున వృద్ధి చెందింది. ఫలితంగా మన దేశం బియ్యం, గోధుమలను ఎగుమతి చేయడం ప్రారంభించింది. అయితే ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు కేవలం ఆహార ధాన్యాలను మాత్రమే అందిస్తున్నారు తప్పించి అవసరమైన పప్పు ధాన్యాలు, పండ్లు, కూరగాయలు సరఫరా చేయడం లేదు. ఫలితంగా ప్రజల్లో పోషకాహార లోపం ఏర్పడింది.

### అందుబాటులో లేని ఆరోగ్యకరమైన ఆహారం

ఆహార భద్రత, పోషకాహారంపై 2011లో ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏఓ) ఓ పరిశీలన ప్రారంభించింది. భారతదేశంలోని జనాభాలో 74.1 శాతం మందికి ఆరోగ్యకరమైన ఆహారం అందడం లేదని అది తేల్చింది. గతేడాది విడుదలైన ప్రపంచ ఆకలి సూచికలో భారత్ 111వ స్థానంలో (మొత్తం 125 దేశాల్లో) నిలిచింది. ఈ సూచికలో ప్రతి ఏటా మన ర్యాంకింగ్ పడిపోతూనే ఉంది. 2016లో 97, 2017లో 100, 2018లో 103, 2022లో 107 ఇలా మన ర్యాంక్ పతనమవుతూనే ఉంది. హైతీ, సబ్–సహారా ఆఫ్రికాలోని 12 దేశాలు మాత్రమే మన కంటే తక్కువ ర్యాంకులో ఉన్నాయి. దేశంలో ఐదేండ్ల కంటే తక్కువ వయసున్న ప్రతి ముగ్గురు చిన్నారుల్లో ఒకరు తక్కువ బరువును, 36 శాతం మంది తక్కువ ఎత్తును కలిగి ఉన్నారని 2019–21 జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే తెలిపింది. వయసుకు తగినట్టు బరువు, ఎత్తు లేకపోవడం పోషకాహార లోపానికి సూచికలు. 19 శాతం మంది పిల్లలైతే ఎత్తుకు తగిన బరువు లేక పీలగా ఉన్నారు. ఇది కూడా పోషకాహార లోపం సూచికే. 2019–21లో దేశ జనాభాలో 36 శాతం మంది కుంగుబాటుకు లోనయ్యారు. 19 శాతం మంది అసాధారణ రీతిలో బలహీనంగా ఉన్నారు. 6–59 నెలల మధ్య వయసున్న పిల్లల్లో 67 శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నారు. పెద్ద వారిలో అంటే 15–49 ఏండ్ల మధ్య వయస్కుల్లో 57 శాతం మహిళలు రక్తహీనతకు గురయ్యారు.



### సౌకర్యాల కొరతతో వృథా

దేశంలో తృణధాన్యాల ఉత్పత్తి పెరుగుతున్నప్పటికీ ఆహారధాన్యాల తలసరి లభ్యత తగ్గిపోతోంది. 1991లో ఒక్కో వ్యక్తికి రోజుకు 510.1 గ్రాముల ఆహార ధాన్యాలు అందుబాటులో ఉండగా 2021లో 507.9 గ్రాములు మాత్రమే లభించాయి. వివిధ కారణాల వల్ల వ్యవసాయోత్పత్తుల్లో 40 శాతం వరకూ నష్టపోవాల్సి వస్తోంది. కోల్డ్ స్టోరేజీ సౌకర్యాలు లేకపోవడంతో పండ్లు, పాలు వంటి 1.3 బిలియన్ టన్నుల సరుకులను నష్టపోవాల్సి వస్తోంది. అయినప్పటికీ వ్యవసాయోత్పత్తుల ఎగుమతుల్లో భారత్ గణనీయమైన వృద్ధే సాధిస్తోంది. వాటి అమ్మకాల ద్వారా 2021–22లో 50.2 బిలియన్ డాలర్ల ఆదాయం సమకూరింది.

### ఉత్పత్తిని దెబ్బతీసే వాతావరణ మార్పులు

ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరుగుతున్నప్పటికీ భవిష్యత్లో వాటి లభ్యత ఎలా ఉంటుంది అనే విషయాన్ని పరిశీలిస్తే 2020–2050 మధ్యకాలంలో దేశ జనాభా 0.82 శాతం వార్షిక వృద్ధి రేటు సాధిస్తుందని అంచనా. అంటే శతాబ్దం మధ్య నాటికి దేశ జనాభా 172,33,80,000కు చేరుతుంది. ఈ సమాచారం ఆధారంగా తృణధాన్యాలు, పప్పు ధాన్యాలు, ఆహార ధాన్యాలు, కూరగాయలు, పాలు, మాంసం, గుడ్ల ఉత్పత్తి సగటున ఏటా వరుసగా 2,65 శాతం, 4.9 శాతం, 2.84 శాతం, 4.65 శాతం, 4.58 శాతం, 11.57 శాతం, 5.82 శాతం మేర పెరిగే అవకాశం ఉంది. వాతావరణ మార్పులు సంభవిస్తే ఉత్పత్తిపై ప్రభావం పడవచ్చు. ఉదాహరణకు 2021లో 113 మిలియన్ టన్నుల గోధుమలు ఉత్పత్తి కాగా 2022లో 107 టన్నుల ఉత్పత్తి మాత్రమే జరిగింది. ఈ ఏడాది అది మరింత పడిపోయి 105 మిలియన్ టన్నులకు చేరుతుందని అంచనా. గతేడాదితో పాటు ఈ ఏడాది కూడా బియ్యం ఉత్పత్తి పడిపోయింది. అందుకే బాసుమతియేతర బియ్యం ఎగుమతులను కేంద్రం నిలిపివేసింది. ఫలితంగా దేశీయ మార్కెట్లో బియ్యం లభ్యత పెరిగింది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా పంటల ఉత్పత్తి తగ్గిపోతే దాని ప్రభావం ఆకలిపై పడుతుంది. 2050 నాటికి ఆకలితో బాధపడే వారి సంఖ్య 11 నుంచి 20 శాతం వరకూ పెరగవచ్చునని ఓ నివేదిక తెలిపింది. దేశంలో 2022 నుండి తీవ్రమైన వడగాల్పులు సర్వసాధారణమై పోయాయి. వాతావరణ మార్పులే దీనికి కారణం. 1900–2018 మధ్యకాలంలో దేశంలో సగటు వార్షిక ఉష్ణోగ్రత 0.7 డిగ్రీలు పెరిగింది.

### ఉత్పత్తి పెంపు అనివార్యం

వ్యవసాయోత్పత్తుల ఎగుమతుల కారణంగా విదేశీ కరెన్సీ బాగానే వస్తోంది. అయితే జనాభా అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి పెరగకపోతే ఎగుమతులను తగ్గించుకోవడంతో పాటు నిత్యావసరాలను మరోసారి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చు. ఈ పరిణామం మన విదేశీ వాణిజ్యంపై ప్రభావం చూపుతుంది. మనం ఇప్పటికే పప్పులు, వంటనూనెలను పెద్ద ఎత్తున దిగుమతి చేసుకుంటున్నాము. దేశం నుంచి ఆహార ధాన్యాల ఎగుమతులు తగ్గితే అది ధరల పెరుగుదలకు దారితీస్తుంది. బియ్యం, గోధుమల ఎగుమతులపై విధించిన నిషేధం కారణంగా మోడీ ప్రభుత్వం అంతర్జాతీయంగా విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఓ అంచనా ప్రకారం జనాభా అవసరాలను తీర్చాలంటే 2030 నాటికి 311 టన్నులు, 2050 నాటికి 350 టన్నుల ఆహార ధాన్యాలను మన దేశం ఉత్పత్తి చేయాల్సి ఉంటుంది. అందుకోసం ఉత్పాదకతనైనా పెంచాలి లేదా సాగు భూమినైనా పెంచాలని నిపుణులు సూచించారు.

### ఉన్న మాటంటే ఉలుకెక్కువ

తాజాగా ప్రకటించిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఫలితాలు ప్రభుత్వానికి అసంతృప్తిని కలిగించాయి. అది నివేదికను రూపొందించిన ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ పాపులేషన్ సైన్సెస్ డైరెక్టర్ సస్పెన్షన్కు దారి తీసింది. ఇకపై నివేదికల్లో రక్తహీనత అనే పదమే కనిపించకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2011–12, 2017–18 మధ్యకాలంలో దేశంలో దారిద్ర్య రేఖకు దిగువన నివసిస్తున్న జనాభా శాతం పెరిగిందని జాతీయ శాంపిల్ సర్వే కార్యాలయం వెల్లడించింది. దీంతో ఆ నివేదిక ప్రచురణను ప్రభుత్వం నిలిపి వేసింది. గణాంక వివరాలు బహిర్గతం కావడానికి కారకులైన ఇద్దరు స్టాటిస్టీషియన్లు తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు.

### అడుగంటుతున్న భూగర్భ జలాలు


వివిధ కారణాలతో దేశంలో 147 మిలియన్ హెక్టార్ల భూమి ఇప్పటికే సారాన్ని కోల్పోయింది. వాతావరణ మార్పులు అగ్నికి ఆజ్యం పోస్తున్నాయి. ఈ నేపథ్యంలో 2050 నాటికి వ్యవసాయ యోగ్యమైన భూమిలో సగం బీడుగా మారిపోయే ప్రమాదం ఉంది. అంతిమంగా అది ఉత్పాదకత తగ్గడానికి దారితీస్తుంది. భూమిలో లవణాలు పేరుకుపోతున్నాయని, ఫలితంగా ఆహార భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉన్నదని, ఆర్థికాభివృద్ధి దెబ్బ తింటుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. పదేండ్ల క్రితం అంటే 2012–14లో వేసిన ఓ అంచనా ప్రకారం భూమిలో లవణాలు పేరుకు పోవడంతో అప్పటికే 16.84 మిలియన్ టన్నుల వ్యవసాయోత్పత్తులకు నష్టం చేకూరింది. పులి మీద పుట్రలా జల వనరుల లభ్యత కూడా తగ్గిపోతోంది. జనాభాతో పాటు నీటి వినియోగం కూడా పెరగడంతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. హరిత విప్లవ కాలం నుంచి నీటి వినియోగం అధికంగా ఉండే పంటలనే రైతులు పండిస్తున్నారు. దేశంలో లభ్యమవుతున్న భూగర్భ జలాలలో 89 శాతం వ్యవసాయానికే ఖర్చువుతున్నాయి. అందుకే 2007–2017 మధ్యకాలంలో భూగర్భ జల మట్టం 61 శాతం పడిపోయింది.

# జమ్మూకాశ్మీర్లో బీజేపీకి గడ్డు పరిస్థితే

నేషనల్ కాన్ఫరెన్సే హవాశ్రీనగర్ : పది సంవత్సరాల విరామం తర్వాత కేంద్రపాలిత ప్రాంత హోదాను కోల్పోయిన ఐదు సంవత్సరాల తర్వాత సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జమ్మూకాశ్మీర్లో తొలిసారి వచ్చే నెలలో శాసనసభ ఎన్నికలు జరగబోతున్నాయి. సెప్టెంబర్ 18తో ప్రారంభమయ్యే పోలింగ్ ప్రక్రియ మూడు దశలుగా సాగుతుంది. అక్టోబర్ 1వ తేదీతో ముగుస్తుంది. ఇప్పటికే అక్కడ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చింది. జమ్మూకాశ్మీర్లో 2018 జూన్ నుండే ప్రభుత్వం లేదు. భద్రతా పరిస్థితులు దారుణంగా ఉన్న నేపథ్యంలో పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (పీడీపీ)తో బీజేపీ సంబంధాలను తెంచుకుంది. అయితే ఇది వ్యూహాత్మకంగా తీసుకున్న నిర్ణయమే. 2019 లోక్సభ ఎన్నికలకు ముందు కాశ్మీర్లో శాసనసభ ఎన్నికలు జరిగే అవకాశాలు లేవని బీజేపీకి తెలుసు. 2018 డిసెంబరులో అక్కడ గవర్నర్ పాలన ముగిసింది. రాష్ట్రపతి పాలన అమలులోకి వచ్చింది. ఈ పరిణామం ఆర్టికల్ 370 రద్దు చేయడానికి మోడీ ప్రభుత్వానికి అందివచ్చిన అవకాశంగా భావించవచ్చు.

డీడీసీలపై విమర్శలు

ప్రత్యేక హోదా రద్దు తర్వాత జమ్మూకాశ్మీర్ సుదీర్ఘ కాలం రాజకీయంగా సుప్తచేతనావస్థలో ఉండిపోయింది. 2020లో ప్రభుత్వం జిల్లా అభి వృద్ధి మండళ్లకు (డీడీసీలు) ఎన్నికలు నిర్వహిం చింది. ప్రజాస్వామ్య ప్రక్రియను క్రమేపీ పునరుద్ధ రించేందుకు తాను కట్టుబడి ఉన్నానని చెప్పుకు నేందుకే కేంద్రం ఈ ఎన్నికలు జరిపింది. అయితే




ఈ వ్యవస్థపై ఆందోళనలు వ్యక్తమయ్యాయి. దేశంలో ఎక్కడా లేని విధంగా డీడీసీలను ఏర్పాటు చేసి, ఎన్నికలు జరపడం ప్రజాస్వామ్య నిర్మాణానికి అర్థమా అని పలువురు ప్రశ్నించారు. సాధారణంగా సర్పంచ్లు జిల్లా అభివృద్ధి బోర్డులను ఎన్నుకోవడం దేశంలో సంప్రదాయంగా వస్తోంది. ప్రత్యక్ష ఓటింగ్ పద్ధతి ద్వారా డీడీసీలను ఎన్నుకోవడంపై జమ్మూకాశ్మీర్ మాజీ ఆర్థిక మంత్రి హసీబ్ ద్రాబు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మండళ్లు రాష్ట్ర శాసనసభకు సమాంతర వ్యవస్థగా మారతాయని, ఈ చర్య శాసనసభను కించపరచడమే అవుతుందని ఆయన విమర్శించారు.

కాశ్మీర్లో అభ్యర్థులను నిలపని బీజేపీ

ఇటీవల జరిగిన లోక్సభ ఎన్నికల్లో కాశ్మీర్ ప్రాంతంలో అభ్యర్థులను నిలిపేందుకు బీజేపీ వెనకాడింది. పునర్విభజనలో భాగంగా జమ్మూ లోని పిర్ పంజల్ ప్రాంతాన్ని కాశ్మీర్లో కలపడం దీనికి కారణం. కాగా దక్షిణ, మధ్య కాశ్మీర్లో నేషనల్ కాన్ఫరెన్స్ రెండు లోక్సభ స్థానాలను గెలుచుకుంది. ఉత్తర ప్రాంతంలో మిగిలిన ఏకైక స్థానంలో తిరుగుబాటు రాజకీయ నాయకుడు షేక్ అబ్దుల్ రషీద్ విజయం సాధించారు. ఉగ్రవాద ఆరోపణలపై ఆయన ప్రస్తుతం జైల్లో ఉన్నారు. ఈ పరిణామం బీజేపీకి ఇబ్బంది కరంగా, అవమానకరంగా మారింది. బీజేపీని వ్యతిరేకించే పార్టీలన్నీ రషీద్ విజయాన్ని ఆకాశానికి ఎత్తేశాయి.

ఎన్సీదే హవా

జమ్మూ ప్రాంతంలో పహారీ భాష మాట్లాడే వారికి రిజర్వేషన్లు కల్పించడంతో అక్కడ బీజేపీకి మంచి ఫలితాలు దక్కాయి. జమ్మూలో కమలదళానికి ఓ కొత్త ఓటు బ్యాంక్ ఏర్పడింది. మొత్తంగా ఆర్టికల్ 370 రద్దుపై పెల్లుబికిన ప్రజాగ్రహం ఎన్నికల ఫలితాల్లో కన్పించింది. పిర్ పంజల్ ప్రాంతంలో సైన్యాన్ని దింపుతూ మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. హింసను ప్రేరేపించి ఎన్నికలు వాయిదా పడేలా చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపణలు వచ్చాయి. అక్టోబరులో జరిగే ఎన్నికల్లో ఏ పార్టీ అధికారం లోకి వచ్చినప్పటికీ నేషనల్ కాన్ఫరెన్స్ కీలక పాత్ర పోషించడం తథ్యం. ఎందుకంటే ఇటీవల జరిగిన లోక్సభ ఎన్నికల్లో ఆ పార్టీ 34 శాసనసభ స్థానాల్లో (మొత్తం స్థానాలు 90) ఆధిక్యత పొందింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఏర్పాటులో అది కీలక పాత్ర పోషిస్తుంది. జమ్మూకాశ్మీర్లో ప్రభుత్వం లేకపోవడంతో అధికారులదే రాజ్యంగా మారింది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకు కొద్ది గంటల ముందు పెద్ద ఎత్తున పోలీస్ అధికారుల బదిలీలు జరిగాయి. దీనిపై నేషనల్ కాన్ఫరెన్స్ మండిపడింది. జమ్మూకాశ్మీర్లో కొత్తగా 90 వేల మంది ఓటర్లుగా నమోదయ్యారు. దీంతో అక్కడ మొత్తం ఓటర్ల సంఖ్య 88.03లక్షలకుచేరింది.మహిళలుకూడాపెద్దసంఖ్యలోఓటర్లుగా చేరారు.

PRINTED, PUBLISHED & OWNED BY CHERUKU UPENDAR, PRINTED AT AKSHAYA PRINTERS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EDITOR: CHERUKU UPENDAR, PUBLICATIONS AT HAMSA PUBLICATIONS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EMAIL: PRABHATHASURYUDUEDITOR@GMAIL.COM, RNI: TELTEL12215